గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సి ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.


# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 150, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, శుక్రవారం - 05- జూలై - 2024

PUBLISHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD







2లో

## ఆ బిల్లుల కోసం గుడివాడ గడ్డం గ్యాంగ్ తీవ్ర ప్రయత్నాలు చేసింది మంత్రి నారా లోకేశ్



## ప్రధాని మోదీకి బీసీసీఐ స్పెషల్ గిఫ్ట్!

ప్రధాని మోదీని కలిసిన టీ20 వరల్డ్‌కప్ గెలిచిన రోహిత్ సేన
ఆటగాళ్లను ప్రత్యేకంగా అభినందించిన ప్రధాని
ఈ సందర్భంగా మోదీకి 'నమో' నం. 01
పేరున్న ప్రత్యేక భారత జెర్సీ అందజేత



2లో

## 30మందితో సూపర్ కేబినెట్ ప్రకటించిన మోదీ సర్కార్.. కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడులకు చోటు

# ఎన్నికలప్పుడే రాజకీయాలు... ఆ తర్వాత కలిసి పని చేయాలి

- కేసీఆర్‌పై ఈటలకు ప్రేమ తగ్గినట్లుగా లేదు... అందుకే ఆ మాటలు!
- ప్రధాని నరేంద్రమోదీ,అమిత్ షాతోసీఎం రేవంత్ రెడ్డి భేటీ
- సమావేశంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క
- కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులపై చర్చ
- తెలంగాణ అభివృద్ధికి సహకారం అందించాలని వినతిపత్రం
- పీసీసీ అధ్యక్ష పదవి బాల్ ఏఐసీసీ కోర్టులో ఉందన్న ముఖ్యమంత్రి



వివరాలు 2లో..

ఢిల్లీ: ప్రధాని నరేంద్రమోదీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కూడా పాల్గొన్నారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకారం వంటి అంశాలపై ప్రధానికి వినతిపత్రం ఇచ్చారు.



## కాంగ్రెస్ గూటికి కేకే

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మల్లికార్జున ఖర్గే
- ఆషాఢం తర్వాతే..! కేబినెట్ విస్తరణ, పీసీసీ, నామినేటెడ్ పదవుల భర్తీ
- ఖర్గే, రాహుల్, కేసీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీలో రాని స్పష్టత
- వారం, పదిరోజుల తర్వాత మరోమారు చర్చించే అవకాశం
- మంత్రివర్గ విస్తరణ తేలిన తర్వాతే పీసీసీ అధ్యక్షుడి నియామకం!

2లో



## 1:50 నిష్పత్తిలోనే.. గ్రూప్-1 మెయిన్స్‌పై టీజీపీఎస్సీ స్పష్టత

హైదరాబాద్: గ్రూప్-1 మెయిన్స్‌పై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ప్రధాన పరీక్షకు 1:100 ప్రాతిపదికన ఎంపికచేయాలని ఉద్యోగార్థులు గతకొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలుపుకోవాలని కోరుతున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో గ్రూప్-1 మెయిన్స్‌పై టీజీపీఎస్సీ స్పష్టతనిచ్చింది. మెయిన్స్‌కు 1:50 నిష్పత్తిలోనే అభ్యర్థులను ఎంపిక చేస్తామని తేల్చిచెప్పింది. పరీక్షకు సిద్ధమవుతున్నది. కాగా, ఉద్యోగాల కోసం నిరుద్యోగులు తమ పోరాటాలను మిగతా..2లో

## కేంద్ర కేబినెట్ కమిటీల్లో టీడీపీకి ప్రాధాన్యం

రెండు కమిటీల్లో మంత్రి రామ్మోహన్ నాయుడుకు చోటు

టీడీపీ, జేడీయూ సహా కూటమిలోని పార్టీలకు ప్రాధాన్యత

దేశ భద్రతకు సంబంధించిన కమిటీలో మోదీ, షా, రాజ్ నాథ్, నిర్మల



ఢిల్లీ: కేంద్రంలో మూడోసారి అధికార బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీ సర్కారు.. మూడు వారాల తర్వాత కేబినెట్ కమిటీలను ఏర్పాటు చేసింది. దేశ భద్రత, పార్లమెంట్ వ్యవహారాలు మిగతా..2లో

# ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు భేటీ

- రాష్ట్రానికి ఆర్థిక సాయం, ఇతర అంశాలపై చర్చ

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన కొనసాగుతోంది. ఆయన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో సమావేశమయ్యారు. అంతకుముందు, ప్రధాని నరేంద్ర మోదీతోనూ, కేంద్ర రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతోనూ చంద్రబాబు భేటీ అయ్యారు. ప్రధాని మోదీతో సుమారు అరగంట పాటు చర్చలు జరిపారు. ఏపీకి ఆర్థికసాయం, ఇతర అంశాలపై ప్రధానికి వివరించారు. మరో కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ను కూడా చంద్రబాబు కలిశారు. కాగా, ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబును టీడీపీ ఎంపీలు కలిశారు. ఈ సందర్భంగా విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడును చంద్రబాబు అభినందించారు. ఇటీవల పార్లమెంటులో ప్రమాణస్వీకారానికి అప్పలనాయుడు సైకిల్ పై వెళ్లడం తెలిసిందే. అప్పలనాయుడు పార్లమెంటుకు సైకిల్ పై వచ్చిన విషయాన్ని చంద్రబాబుకు ఇతర ఎంపీలు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. నితిన్ గడ్కరీతో సమావేశం ముగించుకుని బయటికి వచ్చిన చంద్రబాబుకు వారు ఈ విషయం చెప్పడంతో... ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడును పిలిపించిన చంద్రబాబు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. సమయానికి తగినట్టుగా వ్యవహరించారంటూ చంద్రబాబు కొనియాడారు.



ఈ నెల 5న..

సీఎం చంద్రబాబు ఈ నెల 5న (శుక్రవారం) ఉదయం 9 గంటలకు నీతి ఆయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం, ఉదయం 10 గంటలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉదయం 10:45 గంటలకు కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా, మధ్యాహ్నం 12:30 గంటలకు కేంద్ర మంత్రి అథవాలేతో భేటీ అవుతారు. అనంతరం పలువురు పారిశ్రామికవేత్తలతో పాటు జపాన్ రాయబారితో సీఎం భేటీ అవుతారు. సాయంత్రం ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకుంటారు.



## కరకట్టపై ప్రభుత్వ ఫైళ్ల దహనం ఘటనపై... ఆరా తీసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- కృష్ణానది కరకట్టపై గతరాత్రి బస్తాల కొద్దీ ఫైళ్ల దహనం
- ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కు సమాచారం అందించిన టీడీపీ కార్యకర్త

## చంద్రబాబుతో సమావేశమవుతున్నట్లు అమిత్ షాతో చెప్పాను



కూర్చొని పరిష్కరించుకుంటే... సహకారం ఉంటుందని అమిత్ షా హామీ ఇచ్చారని వెల్లడి

కూర్చొని చర్చించిన తర్వాత సీఎంల స్థాయిలో పరిష్కారమవుతాయా? లేదా? తెలుస్తాయని వ్యాఖ్య

ఇంకా సమస్య ఉంటే కేంద్రం... ఆ తర్వాత చట్టం ఉందని వెల్లడి

# ఆ మనిషి మంచివాడు కాబట్టే ప్రజలు నాలుగుసార్లు గెలిపించారు

- పిన్నెల్లికి జగన్ సపోర్ట్
- నెల్లూరు సెంట్రల్ జైల్లో పిన్నెల్లిని పరామర్శించిన జగన్
- ప్రజల్లో వ్యతిరేకత వల్ల వైసీపీ ఓడిపోలేదని వెల్లడి
- ప్రజలకు మంచి చేసి వైసీపీ ఓడిపోయిందని ఆక్రోశం
- చంద్రబాబు మోసపూరిత హామీలకు ప్రజలు ప్రభావితులయ్యారన్న వైసీపీ అధినేత
- పిన్నెల్లిని అన్యాయంగా కేసుల్లో బిగించారని విమర్శలు



నెల్లూరు: మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ నేడు నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించారు. అనంతరం జైలు వెలుపల మీడియాతో మాట్లాడారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై 307 సెక్షన్ కింద హత్యాయత్నం కేసు పెట్టి అన్యాయంగా జైలులో నిర్బంధించారని మండిపడ్డారు. ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా ఇవే కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. మిగతా..2లో

## కరకట్టపై ప్రభుత్వ ఫైళ్ల
# దహనం ఘటనపై...
# ఆరా తీసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

అమరావతి: అమరావతిలో కృష్ణా నది కరకట్టపై ప్రభుత్వ ఫైళ్లు దహనం చేయడం తీవ్ర కలకలం రేపుతోంది. నిన్న రాత్రి AP16 EF 2596 నెంబరు గల ఇన్నోవా వాహనంలో కరకట్టపైకి వచ్చిన వ్యక్తులు... బస్తాల కొద్దీ ఫైళ్లను తగులబెట్టారు. ఇది గమనించిన ఓ టీడీపీ కార్యకర్త ఈ విషయాన్ని వెంటనే పెనమలూరు టీడీపీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్, ఇతర టీడీపీ నేతలకు తెలియజేశాడు. ఆ ఫైళ్లపై మాజీ మంత్రి పెద్దిరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మాజీ చైర్మన్ సమీర్ శర్మ ఫొటోలు ఉండడంతో ఈ విషయాన్ని టీడీపీ నేతలు సీరియస్ గా తీసుకున్నారు. తాజాగా ఈ అంశంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరా తీశారు. ఈ ఘటన వెనుక ఎవరు ఉన్నారన్న విషయంపై వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. దహనం చేసిన ఫైళ్ల వివరాలను వెంటనే తనకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఫైళ్లను దహనం వెనుక ఉన్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులకు నిర్దేశించారు.

# కేంద్ర కేబినెట్ కమిటీల్లో టీడీపీకి ప్రాధాన్యం

ఢిల్లీ: కేంద్రంలో మూడోసారి అధికార బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీ సర్కారు.. మూడు వారాల తర్వాత కేబినెట్ కమిటీలను ఏర్పాటు చేసింది. దేశ భద్రత, పార్లమెంట్ వ్యవహారాలు సహా పలు కీలక కమిటీలను బుధవారం ప్రకటించింది. ఈ కమిటీలలో ఎన్డీఏ కూటమిలోని టీడీపీకి విశేష ప్రాధాన్యం దక్కింది. టీడీపీతో పాటు జేడీయూ, ఎల్జేపీ సహా ఇతరత్రా చిన్న పార్టీలకు కూడా బీజేపీ తగిన ప్రాధాన్యత కల్పించింది. దేశ భద్రత, రక్షణ శాఖ కొనుగోలు వ్యవహారాలు చూసే అత్యున్నత కమిటీలో ప్రధాని మోదీ హెడ్ గా, హోం, రక్షణ, ఆర్థిక శాఖల మంత్రులు మెంబర్లుగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబితా ప్రకారం.. కేంద్ర విమానయాన శాఖ మంత్రి, టీడీపీ నేత కింజరాపు రామ్మోహన్ నాయుడుకు రెండు కమిటీల్లో చోటు దక్కింది. పార్లమెంటరీ వ్యవహారాల కమిటీతో పాటు రాజకీయ వ్యవహారాల కమిటీలో ఆయన ఉన్నారు. అదేవిధంగా, రాజకీయ వ్యవహారాల కమిటీలో బొగ్గు గనుల శాఖ మంత్రి, టీబీజేపీ చీఫ్ కిషన్ రెడ్డికి చోటు దక్కింది. ఇక, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు పార్లమెంటరీ వ్యవహారాల కమిటీలో మోదీ చోటిచ్చారు.

# ప్రధాని మోదీకి బీసీసీఐ స్పెషల్ గిఫ్ట్!

ఢిల్లీ: 2024 టీ20 వరల్డ్‌కప్ గెలిచిన రోహిత్ సేన ఇవాళ ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన విషయం తెలిసిందే. గురువారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ఢిల్లీ విమానాశ్రయంలో దిగిన టీమిండియా ప్లేయర్లు.. ఉదయం 11 గంటలకు ప్రధాని నివాసంలో మోదీని కలిశారు. ప్రధానితో కలిసి వారు అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా మోదీ ప్రతి క్రికెటర్ వద్దకు వెళ్లి అప్యాయంగా పలకరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మోదీకి బీసీసీఐ స్పెషల్ గిఫ్ట్ అందజేసింది. 'నమో' నం. 01 పేరిట ఉన్న ప్రత్యేక టీమిండియా జెర్సీని ఆయనకు అందజేసింది. జట్టు సభ్యుల సమక్షంలో బీసీసీఐ సెక్రటరీ జైషా, అధ్యక్షుడు రోజర్ బిన్నీ ఈ స్పెషల్ జెర్సీని మోదీకి అందజేశారు. ఇక ప్రధాని మోదీతో భేటీ అనంతరం భారత జట్టు ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి ముంబైకి బయల్దేరింది.

# 1:50 నిష్పత్తిలోనే..
# గ్రూప్-1 మెయిన్స్‌పై టీజీపీఎస్సీ స్పష్టత

మొదటి పేజి తరువాయి

ఉధృతం చేస్తున్నారు. రోడ్డెక్కి ధర్నాలు, ఆందోళనలు, నిరాహారదీక్షలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ నెల 5న టీజీపీఎస్సీ ముట్టడికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వేలాది సంఖ్యలో పాల్గొనేందుకు సన్నాహాలు చేస్తున్నారు. డిమాండ్లు నెరవేర్చేందుకు గురువారం వరకు గడువు అని అల్టిమేటం జారీచేశారు. ప్రభుత్వం దిగిరాకుంటే నిరుద్యోగుల ధర్నా తప్పదని హెచ్చరిస్తున్నారు. ఏటా రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, గ్రూప్-1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తి అమలు, గ్రూప్ 2, 3, డీఎస్సీలో పోస్టుల పెంపు వంటి డిమాండ్లపై ప్రభుత్వం దిగిరావాలని డిమాండ్ చేస్తున్నారు. 'హలో నిరుద్యోగి.. చలో టీజీపీఎస్సీ ముట్టడి'కి బీఆర్ఎస్‌తోపాటు ఇతర రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి. గ్రూప్-1 కొత్త నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 19న టీజీపీఎస్సీ విడుదల చేసింది. 563 పోస్టులతో గ్రూప్-1 కొత్త నోటిఫికేషన్‌ను ప్రకటించింది. ఈ పోస్టులకు జూన్ 9న పిలిమ్స్ పరీక్ష నిర్వహించింది. త్వరలోనే ఈ ఫలితాలు వెలువనున్నాయి. ఇక అక్టోబర్ 21 నుంచి 27 వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. ఇందులో మొత్తం 7 పేపర్లు ఉండనున్నాయి. ఇంగ్లిష్ క్వాలిఫయింగ్ పేపర్ కావడంతో పదో తరగతి స్టాండర్డ్‌లో నిర్వహించనున్నారు. ఈ మార్కులను మెయిన్స్ మొత్తం మార్కులలో కలుపరు.

గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్..

గ్రూప్-1 మెయిన్స్ లో ఆరు పేపర్లు ఉంటాయి. ప్రతీ పేపర్ ను 3 గంటల వ్యవధిలో 150 మార్కులకు నిర్వహిస్తారు. మెయిన్ పరీక్షలను ప్రతీ రోజు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు నిర్వహిస్తారు.

జనరల్ ఇంగ్లిష్ (క్వాలిఫయింగ్ పేపర్) - అక్టోబర్ 21
పేపర్-1 (జనరల్ ఎస్సే) -అక్టోబర్ 22
పేపర్-2 (చరిత్ర, సంస్కృతి, భూగోళశాస్త్రం) - అక్టోబర్ 23
పేపర్ -3 (ఇండియన్ సొసైటీ, రాజ్యాంగం, అడ్మినిస్ట్రేషన్) - అక్టోబర్ 24
పేపర్ -4 (ఎకానమీ, డెవలప్‌మెంట్) - అక్టోబర్ 25
పేపర్- 5 (సైన్స్ - సాంకేతికత, డేటా ఇంటర్‌ప్రిటేషన్ ) - అక్టోబ్ 26
పేపర్-6 (తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర నిర్మాణం) - అక్టోబర్ 27.

## చంద్రబాబుతో సమావేశమవుతున్నట్లు
# అమిత్ షాతో చెప్పాను: రేవంత్ రెడ్డి

ఢిల్లీ: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఈ నెల 6న సమావేశమవుతున్నట్లు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాకు చెప్పానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రధాని మోదీ, అమిత్ షాతో భేటీ అనంతరం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆరో తేదీన మంచి వాతావరణంలో ఇరువురు ముఖ్యమంత్రులం చర్చించుకుంటున్నామని అమిత్ షా దృష్టికి తీసుకువెళ్లామన్నారు. 'మీరు సమస్యలు పరిష్కరించుకుంటామంటే మా సహకారం ఉంటుంది' అని అమిత్ షా తమకు హామీ ఇచ్చారని సీఎం తెలిపారు. నీటి పంపకాలు సహా ఎన్నో అంశాలు ఇరు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తున్నారా? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, ముఖ్యమంత్రులు కూర్చొని చర్చించిన తర్వాత కదా సీఎంల స్థాయిలో పరిష్కారమవుతాయా? లేదా? అని తెలిసేది అన్నారు. ఇరువురు సీఎంలు కూర్చున్న తర్వాత కూడా ఏ విషయంలోనైనా భిన్నాభిప్రాయాలు ఉంటే కేంద్రం సహకరిస్తుందన్నారు. ఇంకా సమస్య ఉంటే చట్టం ఉందన్నారు.

## ఆ బిల్లుల కోసం గుడివాడ గడ్డం గ్యాంగ్
## తీవ్ర ప్రయత్నాలు చేసింది: మంత్రి నారా లోకేశ్

అమరావతి: గత వైసీపీ పాలనలో గుడివాడలో గడ్డం గ్యాంగ్ ఇష్టానుసారంగా దోపిడీ చేసిందంటూ ఏపీ మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. టిడ్కో ఇళ్లను మంజూరు చేసేందుకు ఒక్కొక్కరి నుంచి రూ.4 లక్షల వరకు వసూలు చేశారని, ఆఖరికి టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవంలో నిమ్మకాయ నీళ్ల పేరిట రూ.28 లక్షలు దోచుకున్నారని మండిపడ్డారు. బిల్లుల కోసం గుడివాడ మున్సిపల్ కమిషనర్ సంతకం ఫోర్జరీ చేశారని, రూ.70 లక్షల విలువైన ఈ బిల్లుల కోసం గడ్డం గ్యాంగ్ తీవ్ర ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. అమృత్ పథకంలో పనులు చేయకుండానే డబ్బులు కొల్లగొట్టారని అన్నారు. జనం సొమ్ము అయితే చాలు... గడ్డం గ్యాంగ్ కు అడ్డు అదుపు ఉండదని, దోచుకోవడమే పని అని నారా లోకేశ్ విమర్శించారు. గడ్డం గ్యాంగ్ దోపిడీకి ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమేనని స్పష్టం చేశారు. దోపిడీకి హద్దు లేదా జగన్? ప్రజాధనాన్ని పందికొక్కులా మెక్కడానికి సిగ్గులేదా? అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## కాకినాడలో ద్వారంపూడి మాఫియా
# భయంకరంగా విస్తరించి ఉంది

### కాకినాడ కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమ ఎగుమతులు

### కాకినాడ పోర్టులో 35,404 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్ చేశామన్న నాదెండ్ల

కాకినాడ: కాకినాడ కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమ ఎగుమతుల అంశంపై ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాకినాడలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి మాఫియా భయంకరంగా విస్తరించి ఉందని అన్నారు. అక్రమంగా బియ్యం ఎగుమతులకు కాకినాడ పోర్టును అడ్డాగా మార్చారని వెల్లడించారు. తనిఖీల సందర్భంగా ఒక్క కాకినాడ పోర్టులోనే 35,404 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేశామని నాదెండ్ల తెలిపారు. కాకినాడ ఒక్కటే కాదు... రాష్ట్రవ్యాప్తంగా బియ్యం అక్రమాలు చేశారని ఆరోపించారు. దోపిడీపై సీఐడీ విచారణ జరిపిస్తామని, కలెక్టర్లకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగిస్తామని మంత్రి నాదెండ్ల వెల్లడించారు. అక్రమాలకు పాల్పడితే ఎవరినీ వదిలే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. రేషన్ మాఫియాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ఈ మాఫియాలో ఎండీయూ వాహన యజమానులు కూడా భాగస్వాములుగా ఉన్నారని ఆరోపించారు. ఎండీయూ వాహన యజమానులను కొనసాగించాలా? వద్దా? అనే విషయమై ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి నాదెండ్ల చెప్పారు. ఇక వైసీపీ హయాంలో రైతులకు భారీగా బకాయిలు పడ్డారని ఆరోపించారు. "జగన్ అరాచక పాలనతో రైతులు అనేక ఇబ్బందులతో చితికిపోయారు. వైసీపీ హయాంలో పౌరసరఫరాల శాఖను రూ.36,300 కోట్ల మేర అప్పులు పాల్జేశారు. రైతుల నుంచి కొన్న ఆహార ధాన్యాలకు వైసీపీ ప్రభుత్వం రూ.1,659 కోట్లు బకాయిలు పెట్టింది. తాజాగా, రైతుల బకాయిల చెల్లింపు కోసం సీఎం చంద్రబాబు రూ.1000 కోట్లు విడుదల చేశారు. 49,989 మంది రైతులకు తొలి విడతలో బకాయిలు చెల్లిస్తాం. నాణ్యత కలిగిన బియ్యాన్ని సరైన తూకంతో ప్రజలకు అందిస్తాం" అని వివరించారు.

# కాంగ్రెస్ గూటికి కేకే



న్యూఢిల్లీ: బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు కాంగ్రెస్ గూటికి చేరారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం కేకేకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ లోక్‌సభా పక్ష నేత రాహుల్‌గాంధీ, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేకే రాకను స్వాగతించిన ఖర్గే, రాహుల్.. రాష్ట్రంలో పార్టీ పటిష్టతకు పని చేయాలని సూచించారు. కాంగ్రెస్‌లో చేరికతో తిరిగి సొంత ఇంటికి వచ్చినట్లుగా ఉందని కేకే వ్యాఖ్యానించారు. ఈ భేటీ అనంతరం కేకే రాకను స్వాగతిస్తూ ఖర్గే ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కేకే అనుభవం పార్టీని బలోపేతం చేసేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

### ఆషాఢం తర్వాతే..! కేబినెట్ విస్తరణ, పీసీసీ, నామినేటెడ్ పదవుల భర్తీ

న్యూఢిల్లీ: సమీకరణలు కుదరలేదు. జిల్లాలు, సామాజిక వర్గాల ప్రాతిపదికపై ఏకాభిప్రాయం వ్యక్తం కాలేదు. దీంతో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్షుడి నియామకం, నామినేటెడ్ పదవుల భర్తీ ఆశలపై కాంగ్రెస్ అధిష్టానం తాత్కాలికంగా నీళ్లు చల్లింది. ఆయా అంశాలపై మరో వారం, పదిరోజుల తర్వాత తీరిగ్గా చర్చిద్దామంది. అప్పటివరకు వేచి చూడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సూచించింది. వాస్తవానికి జూలై మొదటి వారంలోనే కీలక పదవుల భర్తీ జరుగుతుందని సీఎం స్వయంగా ప్రకటించారు. ఆ మేరకు ముమ్మర కసరత్తు జరిగినా చివరకు అన్నీ వాయిదా పడ్డాయి. కేబినెట్ విస్తరణ సహా పదవుల పంపకాలన్నీ ఆషాఢ మాసం పూర్తయ్యాక ఆగస్టులోనే ఉండే అవకాశం ఉందని ఏఐసీసీ వర్గాలంటున్నాయి.

తాజా భేటీలోనూ తేలని సమీకరణలు

రాష్ట్ర కేబినెట్‌లో ఖాళీలు పూరించడం, కొత్త పీసీసీ అధ్యక్షుడి ఎంపిక, నామినేటెడ్ పదవుల భర్తీపై గడిచిన వారం, పది రోజులుగా ముమ్మర కసరత్తు జరుగుతున్న విషయం తెలిసిందే. సీఎం రేవంత్‌రెడ్డి వారం కిందట కూడా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ఈ అంశాలపై చర్చలు జరిపారు. అధిష్టానం సైతం ఈ విషయమై రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిల అభిప్రాయాన్ని తీసుకుంది.

తాజాగా ఈ అంశాలపై చర్చించేందుకు ఢిల్లీ వచ్చిన రేవంత్‌రెడ్డి మరోమారు ఖర్గే, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, కేసీలతో భేటీ అయ్యారు. సుమారు గంట పాటు చర్చలు కొనసాగాయి. మంత్రివర్గంలోకి తీసుకునేందుకు పరిగణనలోకి తీసుకుంటున్నవారి పేర్లను మరోమారు పరిశీలించారు. ఇందులో మహబూబ్‌నగర్ జిల్లా నుంచి వాకిటి శ్రీహరి, నిజామాబాద్ జిల్లా నుంచి పి.సుదర్శన్‌రెడ్డి, నల్లగొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బాలూనాయక్, రంగారెడ్డి జిల్లా నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, టి.రామ్మోహన్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రేంసాగర్‌రావు, వివేక్‌ల పేర్లు ఈ జాబితాలో ఉన్నాయి. ఇందులో వాకిటి శ్రీహరి పేరుపై ఏకాభిప్రాయం ఉన్నప్పటికీ మిగతా పేర్ల విషయంలో పీఠముడి నెలకొంది.

ఇలాగైతే ఏం చేయాలి..?

నిజామాబాద్ జిల్లా నుంచి పీసీసీ అధ్యక్ష రేసులో మహేశ్‌కుమార్ గౌడ్, గతంలో నిజామాబాద్ నుంచి ఎంపీగా ఉన్న మధుయాష్కీ గౌడ్‌లు ఉన్న దృష్ట్యా, ఒకవేళ వీరిలో ఒకరికి ఆ పదవి కట్టబెడితే, అదే జిల్లా నుంచి మంత్రి పదవి ఆశిస్తున్న సుదర్శన్‌రెడ్డిని ఏమి చేయాలన్న దానిపై సందిగ్ధత నెలకొంది. దీనిపై నేతలు తర్జనభర్జన పడుతున్నారు. ఇక నల్లగొండ జిల్లాలో రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తే, ఇదే జిల్లా నుంచి ఇప్పటికే ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో కలిపి మొత్తం ముగ్గురు రెడ్లు మంత్రులవుతారు.

ఒకవేళ ఆ అంశాన్ని పక్కన పెట్టినా, జిల్లా నుంచి ఎస్టీ ఎమ్మెల్యేగా ఉన్న బాలూనాయక్‌కు మంత్రి పదవి ఇవ్వడం కష్టంగా మారుతుంది. ఇక ఆదిలాబాద్ జిల్లా నుంచి ఇద్దరు సీనియర్ నేతలు జి.వివేక్, ప్రేంసాగర్ రావుల విషయంలోనూ సందిగ్ధత నెలకొంది. భట్టి సహా ఇతర నేతలు మద్దతిస్తున్న వెలమ సామాజిక వర్గానికి చెందిన ప్రేంసాగర్‌ను కేబినెట్‌లోకి తీసుకుంటే ఓసీ సామాజికవర్గం నుంచి మంత్రుల సంఖ్య పెరుగుతుంది. ఇక గ్రేటర్ హైదరాబాద్ నుంచి మల్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి రేసులో ఉండగా, ఇక్కడ ఒక మైనార్టీకి అవకాశం కల్పించాలనే డిమాండ్ కూడా గట్టిగా ఉంది. దీంతో వీరి విషయంలోనూ నిర్ణయానికి రాలేకపోయారు. ఇలా పలు పేర్ల విషయంలో పలు సమీకరణాలు ముడిపడి ఉండటంతో నేతలు ఒక నిశ్చితాభిప్రాయానికి రాలేకపోయారు. ఈ దృష్ట్యానే కేబినెట్ విస్తరణ అంశాన్ని ప్రస్తుతానికి పక్కన పెట్టాలని, వారం, పదిరోజుల తర్వాత దీనిపై చర్చిద్దామని హైకమాండ్ పెద్దలు ముఖ్యమంత్రికి చెప్పినట్లుగా కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

### పీసీసీ సైతం వాయిదానే..

బుధవారం నాటి భేటీలో పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై కూడా చర్చించినా, దీన్ని సైతం అధిష్టానం పెద్దలు తేల్చలేకపోయారు. అధ్యక్ష పదవిని బీసీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేతలు మహేశ్, మధుయాష్కీలలో ఒకరికి కట్టబెట్టాలనే ఆలోచన చేసినప్పటికీ సమీకరణలు కుదరని దృష్ట్యా, ఎస్సీ సామాజిక వర్గం నుంచి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, సంపత్‌కుమార్, ఎస్టీ సామాజిక వర్గం నుంచి బలరాం నాయక్‌ల పేర్లు కూడా మరోమారు చర్చకు వచ్చినట్లు తెలిసింది. దీంతో జిల్లాలు, సామాజిక వర్గాల సమీకరణలు, మంత్రివర్గ విస్తరణ తేలిన తర్వాతే దీనిపై నిర్ణయం తీసుకోవాలని అధిష్టానం భావించినట్లు తెలిసింది. ఇక కేబినెట్ విస్తరణ, పీసీసీ అధ్యక్షుడి నియామకం పూర్తయ్యాకే ఇతర పదవుల భరీత్ అంశంపై హైకమాండ్ దృష్టి పెట్టే అవకాశం ఉందని ఏఐసీసీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

# ఆ మనిషి మంచివాడు కాబట్టే ప్రజలు నాలుగుసార్లు గెలిపించారు

మొదటి పేజి తరువాయి

టీడీపీకి, చంద్రబాబుకు ఓటేయలేదన్న ఒకే ఒక్క కారణంతో ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని, దొంగ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. దాడులు చేసేది వీళ్లే... మళ్లీ తమపైనే దాడులు చేస్తున్నారంటూ కేసులు పెట్టేదీ వీళ్లే అని జగన్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఇంత దారుణంగా పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. గత ఐదేళ్లలో జరిగిన వైసీపీ పాలనలో తాము కులం, మతం, ప్రాంతం చూడలేదని, చివరికి ఏ పార్టీకి ఓటు వేశారన్నది కూడా చూడకుండా... అర్హతనే ప్రామాణికంగా తీసుకుని ప్రతి ఒక్కరికీ మంచి చేశామని వెల్లడించారు. కానీ, టీడీపీ వాళ్లు ఎన్నికల్లో వాళ్లకు ఓటేయలేదని ఇవాళ రాష్ట్రాన్ని రావణకాష్ఠంలా చేస్తున్నారని అన్నారు. వైఎస్సార్ విగ్రహాలు కూడా ధ్వంసం చేస్తున్నారని, ఇవన్నీ కూడా శిశుపాలుని పాపాల మాదిరిగా పండుతాయని పేర్కొన్నారు. ప్రజలు చంద్రబాబుకు గట్టిగా బుద్ధి చెప్పే రోజులు కూడా తొందర్లోనే ఉన్నాయని జగన్ వ్యాఖ్యానించారు. "ప్రజలు తనకు ఎందుకు ఓటు వేశారో చంద్రబాబు ఆలోచించుకోవాలి. ప్రజల్లో వ్యతిరేకత వల్ల వైసీపీ ఓడిపోలేదు. ప్రజలకు మంచి చేసి వైసీపీ ఓడిపోయింది. చంద్రబాబు ఇచ్చిన మోసపూరిత హామీలకు ప్రజలు ప్రభావితులయ్యారు. 10 శాతం మంది అటువైపు మళ్లడంతో చంద్రబాబు అధికారంలోకి రాగలిగారు. ఎన్నికల హామీలు నిలబెట్టుకోవడంలో చంద్రబాబు విఫలమయ్యారు. రైతు భరోసా, తల్లికి వందనం పథకాలు ఇప్పటివరకు ఇవ్వలేదు. 18 ఏళ్లు పైబడిన ప్రతి అక్కచెల్లెమ్మకు నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు ఇస్తామన్నారు. రాష్ట్రంలో 2.10 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. నెలకు రూ.1500 ఎప్పట్నించి ఇస్తావంటూ ఈ మహిళలంతా చంద్రబాబును అడుగుతున్నారు. ముందు ఈ హామీలు నిలబెట్టుకోవడంపై చంద్రబాబు శ్రద్ధ చూపించాలి. ఇవేవీ చెయ్యకుండా కేవలం భయాందోళనలు సృష్టించాలి, దొంగ కేసులు పెట్టి ఇరికించాలి, ఆస్తులు ధ్వంసం చేయాలి, వైసీపీ మద్దతదారులను ఇబ్బందిపెట్టాలన్న దుర్మార్గపు ఆలోచనతో అడుగులు వేయడం హేయమైన రాజకీయం. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విషయంలోనూ ఇదే జరిగింది. అన్యాయమైన రీతిలో ఆయనపై కేసులు బిగించారు. గ్రామంలో ఉన్న ఎస్సీలు ఓటు వేసే పరిస్థితి లేకపోవడంతో, మా ఎమ్మెల్యే ఎస్పీకి ఫోన్ చేసినా స్పందన లేకపోయింది. సున్నితమైన ఏరియాలో ఉన్న ఆ బూత్ లో కేవలం ఒక హెూంగార్డును సెక్యూరిటీగా పెట్టారు. ఆ బూత్ లో అన్యాయం జరుగుతుండడంతో ఎమ్మెల్యే లోపలికి వెళ్లి ఈవీఎం పగులగొట్టాడు. వైసీపీకే ఓట్లు పడుతుంటే ఎమ్మెల్యే వెళ్లి ఈవీఎంను పగులగొట్టాల్సిన



అవసరం ఏముంది? అక్కడికి వెళ్లినప్పుడు జరుగుతున్న అన్యాయం చూశాడు కాబట్టే కదా ఈవీఎంను పగులగొట్టాడు! ఈవీఎంను పగులగొట్టిన కేసులో తనకు బెయిల్ వచ్చింది. ఇవాళ తను లోపల ఉంది ఈవీఎంను పగులగొట్టిన కేసులో కాదు... ఎమ్మెల్యే అక్కడికి వెళ్లి హత్యాయత్నం చేశాడంటూ నమోదైన కేసులో జైల్లో ఉన్నాడు. అక్కడ రిగ్గింగ్ చేస్తున్నది వాళ్లయితే, అడ్డుకోవడానికి వెళ్లిన ఎమ్మెల్యే హత్నాయత్నం చేస్తాడా? ఇలా చెప్పడానికైనా ఓ హద్దు ఉండాలి. ఈవీఎం ఘటన జరిగిన 10 రోజుల తర్వాత ఈ హత్యాయత్నం కేసు పెట్టారు. నిజంగానే హత్యాయత్నం జరిగి ఉంటే మే 17 నుంచి 20వ తేదీ వరకు విచారణ జరిపిన సిట్ తన నివేదికలో ఆ విషయం పేర్కొని ఉండేది కదా! అతడ్ని వేధించడానికే ఈ విధంగా వ్యవహరిస్తున్నారు. ఆ మనిషి వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచాడు. ఆ మనిషి స్థిరంగా గెలుస్తూ వస్తున్నాడంటే ఆ మనిషి మంచివాడు కాబట్టే కదా. ఆ మనిషి మంచివాడు కాబట్టే ప్రజలు ఆశీర్వదిస్తూ వచ్చారు. అలాంటి వ్యక్తిని తీసుకువచ్చి ఇలా తప్పుడు కేసుల్లో ఇరికించడం ఎంతవరకు ధర్మం?" అని జగన్ ప్రశ్నించారు.

# ఎన్నికలప్పుడే రాజకీయాలు...
# ఆ తర్వాత కలిసి పని చేయాలి



మొదటి పేజి తరువాయి

అంతకుముందు, ముఖ్యమంత్రి కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు.

ఉపరాష్ట్రపతిని కలవనున్న కే కేశవరావు

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌ను ఎంపీ కే కేశవరావు కలవనున్నారు. ఆయన తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయనున్నారు. నిన్న ఏఐసీసీ అధ్యక్షుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ మారిన నేపథ్యంలో తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు.

అమిత్ షాతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం

ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. ఆయన వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా వెళ్లారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చిస్తున్నారు. అలాగే విభజన హామీలపై కూడా చర్చిస్తున్నట్లు సమాచారం. ఇక ఈ భేటీ ముగిసిన అనంతరం ప్రధాని మోదీతో రేవంత్ రెడ్డి సమావేశం అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రానికి నిధులపై ప్రధానితో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చర్చించనున్నట్లు సమాచారం.

కేసీఆర్‌పై ఈటలకు ప్రేమ తగ్గినట్లుగా లేదు... అందుకే ఆ మాటలు!: రేవంత్ రెడ్డి

ప్రధాని మోదీ, అమిత్ షాను కలిసిన అనంతరం రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్

బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఇంకా ప్రేమ తగ్గినట్లుగా లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రి అమిత్ షా తదితరులను రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కలిశారు. అనంతరం, మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... బీజేపీ నేతలు ఫిరాయింపులపై మాట్లాడటం విడ్డూరమన్నారు. 11 రాష్ట్రాల్లో బీజేపీ ఎంతోమందిని చేర్చుకొని అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో ప్రభుత్వాలు ఎలా ఏర్పడ్డాయో చెప్పాలన్నారు. అసలు కేసీఆర్ పట్ల బీజేపీ నేతలు, ఈటలకు సానుభూతి ఎందుకో చెప్పాలన్నారు. ఈటల ఇప్పటికీ కేసీఆర్‌నే తన నాయకుడిగా అనుకుంటున్నట్లుగా ఉన్నాడని చురక అంటించారు. అయినా ప్రజలకు మేలు చేయడానికి తాము ఏం చేయాలో అదే చేస్తామన్నారు.

### కేంద్రం సానుకూలంగా స్పందించింది

తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని తాము ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కలిసి కోరినట్లు రేవంత్ రెడ్డి చెప్పారు. ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కతో కలిసి రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్ర పెద్దలను కలిశామన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకేనని... ఆ తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేయాలన్నారు. సత్సంబంధాలు కొనసాగాలని... అందుకే కేంద్రమంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చామన్నారు.వారు కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. వివిధ సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం పని చేయాలనే ఆకాంక్షతో కేంద్రమంత్రులను కలిసినట్లు చెప్పారు. తెలంగాణ ఎదుర్కొంటున్న పలు సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. కేంద్రమంత్రులు సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.

మంత్రి వర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్షపదవి బాల్ ఏఐసీసీ పరిధిలో...

మంత్రి వర్గ విస్తరణపై తాను ఎప్పుడూ తేదీని ప్రకటించలేదని రేవంత్ రెడ్డి చెప్పారు. త్వరలో కేబినెట్ విస్తరణ ఉంటుందని చెప్పారు. తన పీసీసీ అధ్యక్ష బాధ్యతలు ఈ నెల 7న ముగియనున్నాయని, అందుకే కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేయాలని ఏఐసీసీ పెద్దలను కోరినట్లు చెప్పారు. ఇప్పుడు ఈ అంశం ఏఐసీసీ కోర్టులో ఉందన్నారు.

### టార్చ్ వేసుకొని వెతికినా బీఆర్ఎస్ లేదు

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఎక్కడా లేదని ముఖ్యమంత్రి అన్నారు. టార్చ్ లైట్ వేసి వెతికినా దొరకదని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ పుట్టిన 25 ఏళ్లలో ఇంతటి దీనావస్థలో ఎప్పుడూ లేదన్నారు. ఇక బీఆర్ఎస్ గత చరిత్రే... భవిష్యత్తు లేదని జోస్యం చెప్పారు. బీజేపీ అధికారంలో ఉన్న మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి ప్రజలు పట్టం కట్టారన్నారు. తమ పరిపాలనపై విమర్శలు చేసే ముందు బీజేపీ నాయకులు యూపీ, మహారాష్ట్రను పరిగణనలోకి తీసుకొని మాట్లాడాలని హితవు పలికారు.

# 30మందితో సూపర్ కేబినెట్ ప్రకటించిన మోదీ సర్కార్..

ఢిల్లీ: మోదీ హ్యాట్రిక్ నినాదం నిజమైంది. వరుసగా మూడోసారి భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన నరేంద్ర మోదీ.. పూర్తిస్థాయి కేబినెట్‌తో బాధ్యతలను చేపట్టారు. కేబినెట్ ఏర్పడిన 25 రోజుల తర్వాత మోదీ ప్రభుత్వం కేబినెట్ కమిటీలను ప్రకటించింది. 30 మంది కేబినెట్ మంత్రులను వివిధ కమిటీలలో సర్దుబాటు చేసింది. రాష్ట్ర మంత్రులను కూడా 4 కమిటీల్లో ప్రత్యేక ఆహ్వానితులుగా చేర్చారు. అయితే రాజకీయ వ్యవహారాల కమిటీ గురించే ఎక్కువగా చర్చ జరుగుతోంది. ఈ కమిటీలో ప్రధాని నరేంద్ర మోదీతో పాటు 12 మంది సభ్యులుగా ఉన్నారు. ఇది కేబినెట్ కమిటీలలో అత్యంత శక్తివంతమైనదిగా పరిగణిస్తారు. దేశ రాజకీయాలకు సంబంధించిన ప్రధాన నిర్ణయాలను ఈ కమిటీ ప్రతిపాదనపై కేబినెట్ తీసుకుంటుంది. భారత ప్రభుత్వం వ్యాపార కేటాయింపు నియమాలు, 1961 చట్టం ప్రకారం ఈ కమిటీలు పని చేస్తాయి. భారత రాజ్యాంగంలో కేంద్ర మంత్రివర్గం గురించి ప్రస్తావించారు. కానీ ఈ కమిటీలను పేర్కొనలేదు. అందువల్ల కేబినెట్ కమిటీలకు రాజ్యాంగ కమిటీల హెూదా ఉండదు. వ్యాపార నిబంధనల ప్రకారం కేబినెట్ కమిటీలు ఏర్పాటవుతాయి. ఈ వ్యాపార నియమం రాజ్యాంగంలోని ఆర్టికల్ 77(3) ఈ కమిటీలు పని చేస్తాయి. ఇది కేంద్ర మంత్రి మండలి పని తీరును సులభతరం చేయడానికి, కేటాయింపు నియమాలను రూపొందించే హక్కు రాష్ట్రపతికి ఉందని పేర్కొంది. దీని కింద కేబినెట్‌లో అపాయింట్‌మెంట్, సెక్యూరిటీ, పొలిటికల్, పార్లమెంటరీ, స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ గ్రోత్ కమిటీలను ఏర్పాటు చేస్తారు. ఏ కమిటీలో ఏ మంత్రులు ఉండాలో ప్రధాని నిర్ణయిస్తారు. రాజకీయ వర్గాల్లో, ఈ కమిటీని సూపర్ కేబినెట్ అని కూడా పిలుస్తారు. ఎందుకంటే ఈ కమిటీ దేశ రాజకీయాలు, అంతర్గత వ్యవహారాలలో ముసాయిదాలను సిద్ధం చేస్తుంది. సెంట్రల్



సెక్రటేరియట్ ప్రకారం, కేంద్ర, రాష్ట్రాల సమస్యలను పరిష్కరించేందుకు రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ పనిచేస్తుంది. సమాఖ్య వ్యవస్థ కారణంగా భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో వివిధ పార్టీలు అధికారంలో ఉన్నాయి. ఈ రాష్ట్రాల మధ్య సమన్వయం ఏర్పరచి పథకాలను అమలు చేయడమే కేంద్ర ప్రభుత్వ విధి. ఇది కాకుండా, ఏదైనా రాజకీయ లేదా ఆర్థిక సమస్య దేశానికి అంతర్గతంగా హాని కలిగిస్తుందా లేదా అని కూడా ఈ కమిటీ చూస్తుంది. అంతేకాకుండా, ఈ కమిటీ విదేశాలకు సంబంధించిన విధాన విషయాలను అంచనా వేయడానికి కూడా బాధ్యత వహిస్తుంది. సెంట్రల్ సెక్రటేరియట్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఈసారి రాజకీయ వ్యవహారాల కమిటీలో ప్రధాని నరేంద్ర మోదీతో సహా మొత్తం 13 మంది సభ్యులు ఉన్నారు. ఈ కమిటీలో ప్రధానితో పాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హెూం మంత్రి అమిత్ షా, రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ ఉన్నారు. వీరితో పాటు చిన్న పరిశ్రమల శాఖ మంత్రి జితన్‌రామ్ మాంఝీ, షిప్పింగ్ మంత్రి సర్బానంద సోనోవాల్, విమానయాన శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు, అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్, మహిళా అభివృద్ధి శాఖ మంత్రి అనుపూర్ణా దేవి, పార్లమెంటరీ మంత్రి కిరణ్ రిజిజు, బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి పేర్లు కూడా ఉన్నాయి. రాష్ట్రాల వారీగా చూస్తే, కమిటీలో గుజరాత్, మహారాష్ట్ర నుంచి ఇద్దరు చొప్పున, ఉత్తరప్రదేశ్, బీహార్, అస్సాం, అరుణాచల్, జార్ఖండ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, హిమాచల్, రాజస్థాన్ నుంచి ఒక్కొక్కరు చొప్పున మంత్రులు ఉన్నారు. బీజేపీ కోటా నుంచి 10 మందికి, ఇద్దరు కూటమి భాగస్వాములకు కమిటీలో చోటు కల్పించారు. నిర్మలా సీతారామన్, గిరిరాజ్ సింగ్, మన్సుఖ్ మాండవ్య, ప్రహ్లాద్ జోషిలకు ఈసారి కమిటీలో చోటు దక్కలేదు. కేబినెట్‌లోని మొత్తం ఎనిమిది కమిటీల్లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఉన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను 6 కమిటీల్లో చేర్చారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు, ఆరోగ్య మంత్రి జెపీ నడ్డా కేవలం రెండు కమిటీలలో మాత్రమే ఉన్నారు. ఆర్థిక వ్యవహారాల కమిటీలో వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు చోటు దక్కింది. రోడ్డు నిర్మాణ, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని 5 కమిటీల్లో చేర్చారు. గృహనిర్మాణం, రాజకీయ, ఆర్థిక, నైపుణ్యం, వృద్ధికి సంబంధించిన కమిటీలలో గడ్కరీని చేర్చారు. జేడీయూ కోటా నుంచి మంత్రిగా పనిచేసిన లాలన్ సింగ్‌కు ఆర్థిక వ్యవహారాలు, పార్లమెంటరీ వ్యవహారాల కమిటీలో చోటు కల్పించారు. టీడీపీకి చెందిన కే రామ్మోహన్ నాయుడు రాజకీయ వ్యవహారాలు, పార్లమెంటరీ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా ఉన్నారు. ఇక చిరాగ్ పాశ్వాన్‌ను ఇన్వెస్ట్‌మెంట్ అండ్ గ్రోత్ కమిటీలో స్థానం కల్పించారు.

# స్టేడియంలో పారిశుద్ధ్య పనులను మెయిన్ డ్రైనేజీలను పర్యవేక్షించిన కమిషనర్





మెట్టుపల్లి /జులై(4) (గౌతమ్ న్యూస్): గురువారం రోజున మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆధ్వర్యంలో స్టేడియంలో పారిశుద్ధ్య పనులను మెయిన్ డ్రైనేజీలను పర్యవేక్షించినారు కమిషనర్ మాట్లాడుతూ స్టేడియంలో పిచ్చి మొక్కలు తొలగించాలని గుంతలలో మొరము పోయాలని ఆదేశించినారు వర్షాకాలం దృష్ట్యా అన్ని మెయిన్ డ్రైనేజ్ లను క్లీన్ చేయడం జరుగుతుందని తెలిపినారు వేంపేట్ వెళ్లే రోడ్ లో గల మెయిన్ డ్రైనేజ్ ను పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ ముజీబ్ నిజాం నరేష్ అశోక్ పాల్గొన్నారు

## గుడుంబా/సారా రహితంగా రాష్ట్రాన్ని తయారు చేయాలి...

### డి.ఎస్పీ ఉమామహేశ్వర రావు




మెట్ పల్లి /జులై(4) (గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రాన్ని గుడుంబా/సారా రహిత రాష్ట్రంగా మార్చాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన నేపథ్యంలో జగిత్యాల నూతన ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ మరియు ఎక్సైజ్ అధికారులతో సమన్వయ సమావేశం జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ సత్యనారాయణ మరియు మెట్పల్లి డిఎస్పి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎట్టి పరిస్థితుల్లో గుడుంబా తయారీదారులను, అమ్మకం దారులను, సరఫరాదారులను ఉపేక్షించేది లేదని ఎవరైనా నేరం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసులు మరియు ఎక్సైజ్ పోలీసులు నాటు సారాయి లేకుండా చేయాలని ఈ సందర్భంగా కార్యాచరణ సిద్ధం చేసుకున్నారు. సారా తయారీదారులకు మరియు సారా తయారీకి ఉపయోగించే బెల్లం, పట్టిక అమ్మే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే పీడీ చట్టం కింద అరెస్టు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో మెట్పల్లి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వినోద్ రాథోడ్, జగిత్యాల్ ఇన్స్పెక్టర్ ఇన్స్పెక్టర్ వై సర్వేశ్వరరావు మరియు మెట్పల్లి పోలీస్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, కోరుట్ల ఇన్స్పెక్టర్ సురేష్ బాబు మరియు పోలీస్,ఎక్సైజ్ ఎస్సైలు పాల్గొన్నారు.

## మహానంది జాతీయ అవార్డు గ్రహీత

### గనవేని మల్లేష్ యాదవ్ ని ఘనంగా సన్మానించిన రేగుంట గ్రామస్తులు..



మెట్టుపల్లి /జులై(4) (గౌతమ్ న్యూస్): మహానంది జాతీయ అవార్డు అందుకున్న గనవేని మల్లేష్ యాదవ్ ని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించి అభినందించిన రేగుంట గ్రామస్తులు.. యూత్ డెవలప్మెంట్, సామాజిక సేవా రంగంలో రేగుంటతో పాటు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా నిరుపేద ప్రజలకు మల్లేష్ అందించిన సేవలు వెలకట్టలేనివని అన్నారు.. తన సేవలతో జిల్లా వ్యాప్తంగా మా రేగుంట గ్రామానికి గుర్తింపు తేవడం అభినందనీయమని అన్నారు.. సన్మానించిన వారిలో... ఇట్టేడి సంజీవ్ రెడ్డి,కాటిపెల్లి రాజేందర్, మోర రఘు,ఎనగందుల నవీన్, దండికే రవీందర్, ఖైర రాజు,దురిశెట్టి మోహన్ దాస్, ప్రకాష్, ఎద్దండి సుమన్,ముదంపల్లి నరేష్, ఉత్కమ్ భూమాగౌడ్, దువాక గంగారెడ్డి,కొత్తూరి రమేష్,ముదంపల్లి సాయిలు,రంపేకోత రాజు తదితరులు ఉన్నారు..

## రైతులకు చీడపీడలపై అవగాహన కార్యక్రమం



మెట్ పల్లి /జులై(4) (గౌతమ్ న్యూస్): గురువారం రోజున ఆత్మకూర్ గ్రామంలో మొక్క జొన్న పంటలలో చీడపీడల పై వ్యవసాయ అధికారి, మెట్ పల్లి అవగాహన కల్పించటం జరిగింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు మరియు సూక్ష్మదాతు పోషక లోపాలు మండల వ్యవసాయ అదికారి మెట్పల్లి గమనించడం జరిగింది. కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ఏ 100 గ్రాములు / మరానికి లేదా స్పైనోబోరకుఏ 100 %ఎశ్రీ% / మరానికి, వేపనూనె 1 లీటరు తో కలిపి పిచికారి చేసి నివారించవచ్చు. సూక్ష్మదాతు లోప నివారణకు అన్నదేది 400 గ్రాములు / ఎకరానికి పిచికారి చేసి నివారించవచ్చు. ఈ కార్యక్రమంలో %ాజుూ – ా%. భూమేశ్వర్ మరియు రైతులు చౌటపల్లి అంజయ్య, కాటుపల్లి పుదిప్, మాగ్గొడై భుమరెడ్డి తుమ్మల రాజారెడ్డి, తుక్కరెడ్డి లు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యేతో కాలనీ వాసులకు తాగునీరు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో/జులై(4) (గౌతమ్ న్యూస్): వనపర్తి పట్టణ మున్సిపాలిటీ పరిధిలో గల 27 వ వార్డు లో కాలనీవాసుల త్రాగునీటి నీటి అవసరాల కోసం వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ గారు వినోద్ కుమార్ వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తూడి మేఘారెడ్డి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే గారి వెంటనే స్పందించి బోర్వెల్ పంపించి బోర్ వేయించడం జరిగింది 2 ఇంచులు నీళ్లు రావడం జరిగింది, ఈ సందర్భంగా కాలనీవాసులు సంతోషంతో వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తూడి మేఘా రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ స్థానిక కౌన్సిలర్ లక్ష్మీ దేవమ్మ, కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు, నక్క రాములు, లక్ష్మీ రవి యాదవ్, శివ గౌడ్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, కొమ్ము గౌతం, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు,



# తెలంగాణ కొత్త ట్రాఫిక్ రూల్స్!!

## నూతన చట్టాలు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో/జులై(4) (గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఈనెల ఒకటి నుంచి నూతన రాజ్యాంగ చట్టలతో పాటు నూతన ట్రాఫిక్ రూల్స్ అమ్మలోకి వచ్చాయి, నూతన ట్రాఫిక్ రూల్స్ ప్రకారం తెలంగాణలో వాహనదారుల గుండెల్లో రైలు పరిగెడుతుంది, గతంలో కంటే ఈసారి జరిమానాలు భారీ మొత్తంలో విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది, కొత్త నిబంధన ప్రకారం 1. సాధారణ నేరం:గ్ కింద గతంలో ఉన్న జరిమానా: 100 ప్రస్తుతం 500 పెంచారు, రెడ్ లైట్ ఉల్లంఘన నేరం కింద గతంలో ఉన్న జరిమానా:100 ప్రస్తుత జరిమానా:500 పెంచారు, అదేవిధంగా అథారిటీ ఆదేశాలను దిక్కారం కింద గతంలో ఉన్న జరిమానా: 500 ప్రస్తుతం చేరినామా 2000 వేలకు పెంచారు, లైసెన్సు లేకుండా డ్రైవింగ్ చేస్తే గతంలో 500 ఉన్న జరి నామాను ప్రస్తుతం 5000 పెంచారు, అదేవిధంగా అతివేగం ప్రయాణం చేస్తే గతంలో 400 రూపాయలు ఉన్న తేరి నామాను 1000 రూపాయలకు పెంచారు, ప్రమాదకరమైన డ్రైవింగ్ జరినమ గతంలో 1000 రూపాయలు ఉండగా ప్రస్తుతం 5000 కు పెంచారు, మద్యమం సేవించి వాహనం నడుపుతే గతంలో రెండు వేల రూపాయలు ఉన్న జరి నామాను ఇప్పుడు 10000 పూ పెంచారు, రేసింగ్ మరియు అతివేగం వాహనం నడుపుతే గతంలో 500 ఉన్న జరినామాను ఏకంగా 5000 పెంచారు, హెల్మెట్ ధరించకపోవడం వల్ల గతంలో వంద రూపాయలు ఉన్న జరి నామాను ఇప్పుడు 1000 రూపాయలకు పెంచారు, మూడు నెలల పాటు లైసెన్సులో రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు, అదేవిధంగా సీటు బెల్టు ధరించకపోవడం వల్ల గతంలో 100 రూపాయలు ఉన్న జరిమానాలను ప్రస్తుతం 1000 రూపాయలు పెంచారు, అత్యవసర వాహనాలను నిరోధించడం గతంలో ఎలాంటి జరిమానా లేనప్పటికీ ప్రస్తుతం 10000 పెంచారు, ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ గతంలో 1200 రూపాయలు పెంచారు, అదేవిధంగా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ సెల్ ఫోన్ లో మాట్లాడడం ద్విచక్ర వాహనాలపై ఓవర్ లోడింగ్ గతంలో ఉన్న 100 రూపాయల జరినమా లో ప్రస్తుతం 2000 పెంచారు, మూడు నెలల పాటు లైసెన్స్ రద్దు చేస్తూ ప్రకటించారు, భీమా లేకుండా డ్రైవింగ్ చేస్తే గతంలో 1000 రూపాయలు ఉన్న జరిమానా ప్రస్తుతం 2000 పెంచారు, ప్రభుత్వం కొత్త ట్రాఫిక్ రూల్స్ తెచ్చినప్పటికీ తెలంగాణలో ప్రతిరోజు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పని చేస్తున్న ట్రాఫిక్ పోలీసుల సీత పద్యాలు పెంచడంలో మాత్రం ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని పలువురు ట్రాఫిక్ పోలీసులు ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, 24 గంటలు రోడ్లపైన దుమ్ము ధూళి ఎండ, వర్షం, తో సతమతమవుతున్న ట్రాఫిక్ పోలీసుల సమస్యల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయడానికి కోరుతున్నారు, ప్రభుత్వం కేవలం ఆదాయం పైన చూపిస్తున్న శ్రద్ధ ప్రజల పట్ల మానవుల జీవితాల పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పలువురు కోరుతున్నారు,

# యుద్ధాలను ఆపే మోడీ పేపర్ లీకేజీ ఎందుకు ఆపలేకపోయారు

## నీట్ పరీక్ష బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలి పెరుమాండ్ల చరణ్ గౌడ్ ఎన్ఎస్యూఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు అఖిల భారత విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లాలో భారత బంద్ విజయవంతం ఎన్ఎస్యూఐ, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్.యూ, ఏఐఎస్ఎఫ్, యూఎస్ఎఫ్ఐ




మానుకోట జిల్లా /జులై(4) (గౌతమ్ న్యూస్): నీట్ పరీక్షను మరియు ఎన్టీఏ రద్దు చెయ్యాలని అఖిల భారత విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లాలో భారత్ బంద్ ను విజయవంతం చెయ్యడం జరిగింది. పెరుమాండ్ల చరణ్ గౌడ్ మాట్లాడుతూ నీట్ పరీక్షలో అవకతవకలను సుప్రీం కోర్ట్ జడ్జితో విచారణ జరపాలని, కేంద్ర ప్రభుత్వం యొక్క చేతకాని తనానికి నీట్ పేపర్ లీకేజీ ఒక నిదర్శనం అని అన్నారు. యుద్దాలను ఆపే మోడీ పేపర్ లీకేజీ ఎందుకు ఆపలేకపోయారు, 24 లక్షల విద్యార్థుల భవిష్యత్ అంధకారం మారింది, పేపర్ లీకేజీ వెనుక కేంద్ర ప్రభుత్వ నాయకుల హస్తం ఉందని అందుకే మోదీ నోరు ఇప్పడం లేదు అని అన్నారు. నీట్ మరియు ఎన్టీఏ ను రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాము అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్, విజెఎస్ జిల్లా కన్వీనర్ ఇరుగు మనోజ్, ఏఐవైఎఫ్ కార్యదర్శి ప్రవీణ్ లు మాట్లాడుతూ కేంద్రంలో లక్షల రూపాయలకు నీటి పరీక్ష పత్రాలు లీకేజీ చేసి, ఇరు నాలుగు లక్షల మంది జీవితాలతో ఎన్టిఏ ఏజెన్సీ చెలగాటమాడుతుందని, దీనికి సంబంధించి దేశ ప్రధాని ఇప్పటివరకు స్పందించకపోవడం, బిజెపి హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తున్న, పరిస్థితి ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్ టి ఏ చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలి. మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు, విద్యార్థులకు సమాధానం చెప్పాలి. నీటి




పరీక్ష నిర్వహణలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యార్థులు కోరుతున్నట్టు పరీక్షను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని, కోచింగ్ సెంటర్ల పేరుతో, కన్సల్టెన్సీల పేరుతో, పేపర్ లీకేజీలు చేస్తున్న ఎన్ టి ఏ, నీట్ కోచింగ్ సెంటర్ అనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీకి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి, 24,000 మంది విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ నాయకులు పట్ల మధు, ఎన్ఎస్యూఐ మహబూబాబాద్ టౌన్ అధ్యక్షుడు బల్లెం చంటి, టీజీస్ జిల్లా కన్వీనర్ ఇరువు మనోజ్,



ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రవణ్, ఎన్ఎస్యూఐ అసెంబ్లీ ప్రెసిడెంట్ సముద్రాల మహేష్, ఎన్ఎస్యూఐ అసెంబ్లీ జెండ్రాల్ సెక్రటరీ పట్ల చందు, ఏఐవైఎఫ్ కార్యదర్శి ప్రవీణ్, నాయకులు సతీశ్, చింటు, అజయ్, విశ్వతేజ, రాజేష్, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మల్లపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎవరికి వాసమో

మెట్ పల్లి/జులై(4) (గౌతమ్ న్యూస్): మల్లపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్సి మహిళా రావడంతో గుండంపెల్లి గ్రామం నుండి సీనియర్ నాయకులు నర్సయ్య సతీమణి చైర్మన్ పదవిని ఆశిస్తున్నారు. నర్సయ్య ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా అనుభవం, జువ్వడి నర్సింగరావు గారికి దగ్గరి వ్యక్తిగా పాత నాయకిడిగా కలిసివచ్చే అంశం చెర్మెన్ పదవి దక్కుతుందని ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు. కొత్త దంరాజ్ పల్లి గ్రామానికి చెందిన యువ నాయకులు నిగ రవి వారి సతీమణి సైతం చైర్మన్ రేసులో



ఉన్నానని గత 10 సంవత్సరాలుగా పార్టీనే నమ్ముకొని పనిచేశానని, ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశానని, వారి తండ్రిగారు మాజీ సర్పంచ్ గా సేవలు అందించారని నిగ రాజాం ఇప్పుడు సహకార సంఘం డైరెక్టర్ గా ఉన్నారు మాదిగ సామాజిక వర్గానికి చెందిన వీరు మండలంలో చాలాచుట్టరికం మాదిగ సంఘం అంబేత్కర్ యువజన సంఘం లో పట్టుంది ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రచారంలో నిలిచానని, అధిష్టానం ఆశీస్సులు మెండుగా ఉన్నాయని, తనకే చైర్మన్ పదవి వస్తుంది అని బాహటంగానే చెబుతున్నారు. మల్లాపూర్ మండల కేంద్రం నుండి సైతం ఇద్దరు నేతలు పోటీపడుతున్నట్టు వినిపిస్తుంది. నుతిపెల్లి రాజాం ఏండ్ల తరబడి పార్టీ కోసం పనిచేస్తున్నట్టు వివాద రహితుడిగా పేరు ఉందని, చైర్మన్ పదవి కోసం తెరవెనుక పావులు కదుపుతు న్నట్లు కాంగ్రెస్ నాయకులు చర్చిస్తున్నారు. అదే గ్రామం నుండి బండరి రమేష్ కూడా చైర్మన్ రేస్ లో ఉన్నట్లు, కాంగ్రెస్ నాయకులతో ఉన్న సత్సంబంధాలు, మాజీ జెడ్పిటిసి ఏలాల జలపతి రెడ్డి ప్రధాన అనుచరుడిగా గుర్తింపు ఉంది, చైర్మన్ పదవి కోసం తనదైన శైలిలో లాబింగ్ చేస్తున్నట్లు పలువురు సీనియర్ నాయకులు చర్చించుకుంటున్నారు.



### వైస్ చైర్మన్ త్రిముక పోటీ

మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీలో బోయిని హన్మాండ్లు అంటే తెలని వారు ఉండరు ప్రతిపక్షంగా అనేక ధర్నాలు రాస్తా రోకోలు అనేక నిర్బంధాలు కేసులు ఎదుర్కొన్నరు ఉద్యమ నేపథ్యం నుంచి వచ్చిన బోయిని హన్మాండ్లు స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు గారికి ప్రధాన అనుచరుడిగా పేరుంది కొమిరెడ్డి కారమ్ చెందు విజయ్ ఆజాద్ గారి దగ్గర మంచి గుర్తింపు ఉంది మొన్ననే జగిత్యాల జిల్లా బీసీ సెల్ సెక్రెటరీ గా నియమితులయ్యారు ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన హన్మాండ్లు తనకే మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వస్తుంది అని ఆశ భావంతో ఉన్నారు మల్లాపూర్ మండలం ముదిరాజులకు గత ప్రభుత్వం వైస్ చైర్మన్ ఇచ్చిందని గుర్తు





చేశారు మల్లాపూర్ మండల కేంద్రంలో వైస్ చైర్మన్ పదవి కావాలని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొందరు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి చైర్మన్ పదవి ఆశించిన ఎస్సీ మహిళా కావడం తో తరువాత పీరియడ్ లో చైర్మన్ ఇస్తారని సమాచారం అయినా వైస్ చైర్మన్ తనకు సంబంధించిన వారికి ఇవ్వాలని అంటున్నట్లు సమాచారం పూండ్ల లక్ష్మారెడ్డి పీఏసీ డైరెక్టర్ గా ఉన్నారు మళ్లీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వస్తుందని ఆశ భవంతో ఉన్నారు పిఏసి డైరెక్టర్ రాజీనామా చేస్తారా లేదా రెండు కొనసాగుతారా వేచి చూడాలి ఇవన్నీ ఊహనాలా నిజమా అనేది మరి కొన్ని రోజులు వేచి చూడాలి కల్వకుంట్ల సుజిత్ రావు సొంత మండలం కావడంతో చైర్మన్ ఎవరికైనా ఇవ్వండి కానీ వైస్ చైర్మన్ ఆయన సొంత గ్రామమైన మోగిలి పెట్ కు ఇవ్వాలని పట్టు బడుతున్నట్టు సమాచారం ఆయన ప్రధాన అనుచరుడు ఏనల్ల రాముర్రెడ్డి కి ఇవ్వాలని పట్టుబడుతున్నారు అని వారి అనుచరులు చర్చించుకుంటున్నారు ఏ పదవి ఎవరికి వరిస్తుందో వేచి చూడాలి ఆషాడ మాసం రావడంతో పదవులు పంపకం వాయిదా పడ్డట్టు సమాచారం వినబడుతుంది

# ముఖ్యమంత్రికి మాజీ మంత్రి లేఖ!!

## సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు విడుదల చేయాలి!!


SINGIREDDY NIRANJAN REDDY
Ex. Minister for Agriculture, Co-operation & Marketing, Government of Telangana

Dated: 03-07-2024

To
The Hon'ble Chief Minister,
Telangana State,
Hyderabad.

Sir,

Sub: CMRF Cheques - Wanaparthy Constituency - Reg.

I am to inform that during my tenure as Minister for Agriculture/M.L.A., Wanaparthy I have submitted the C.M.R.F. applications of the Constituency people before last Assembly elections for sanction. Owing to the election code and elections, some of them were sanctioned and cheques were prepared. But some of those applications are pending disposal.

Now, I request that the C.M.R.F. cheques pertaining to Wanaparthy Constituency may kindly be handed over to the District Collector, Wanaparthy or the same may be sent directly to the parties by post. It will be inappropriate to handover such cheques to the present M.L.A. as he did not submit such applications. Further pending applications either may be sanctioned or be returned to the returned concerned applicants.

I appreciate your kind concern in this regards.

With regards,

(S. NIRANJAN REDDY)

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో/**జూలై(4) (గౌతమ్ న్యూస్):** మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. వనపర్తి నియోజకవర్గంలో కథ టిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో 2018 డిసెంబర్ నుండి 2023 నవంబర్ వరకు 5సంవత్సరాలలో దాదాపు 17వేల ముఖ్యమంత్రి సహాయనిధులు లబ్దిదారులకు అందజేయడం జరిగింది.ఈ నిధులు అప్పటి ముఖ్యమంత్రి హోదాలో కె.సి.ఆర్ మంజూరు చేశారని ఇంకా 1500దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని అందులో 500 దరఖాస్తుల సహాయ నిధులు మంజూరు అయి పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. మంజూరు అయిన చెక్స్ జిల్లా కలెక్టర్ ద్వారా పంపిణీ చేయాలని లేదంటే నేరుగా లబ్దిదారులకు పోస్ట్ ద్వారా అందజేయాలని విజ్ఞప్తి చేశారు. మంజూరు అయిన సి.ఎం రిలీఫ్ ఫండ్స్ నేను దరఖాస్తు చేయగా మంజూరు అయినాయి అని వాటిని అప్పటి నిధులను ప్రస్తుత వనపర్తి ఎమ్మెల్యే ఎం.ఎల్. ఎ తాను మంజూరు చేసినట్లు పంపిణీ చేయడానికి నిరంజన్ రెడ్డి తప్పు పట్టారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే అప్పటి నిధులను పంపిణీ చేస్తున్న విషయాన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఖండించారు,కాబట్టి వనపర్తి జిల్లా కలెక్టర్ ద్వారా కానీ నేరుగా లబ్దిదారులకు పోస్ట్ ద్వారాగాని అందజేయాలని లేఖలో పేర్కొన్నారు అదేవిధంగా పెండింగ్లో ఉన్న 1000దరఖాస్తుల సి.ఎం రిలీఫ్ ఫండ్స్ త్వరగా మంజూరు చేయగలరని విజ్ఞప్తి చేస్తూ మంజూరు చేయలేని యెడల దరఖాస్తులు, లబ్దిదారులకునేరుగా పంపిస్తూ కారణాలు వివరించాలని లేఖలో పేర్కొన్నారు. విజ్ఞప్తి మన్నిస్తారని లేఖలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ విషయం వనపర్తి నియోజకవర్గ సోషల్ మీడియా టిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ నందిమల్ల అశోక్ తెలిపారు,

# అభివృద్ధి ప్రదాత ఎంపీపీ కిచారెడ్డి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో/**జూలై(4) (గౌతమ్ న్యూస్):** వనపర్తి మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి సమస్యలు లేని గ్రామాలుగా ఎంపీపీ కిచ్చారెడ్డి తీర్చిదిద్దారని కాంగ్రెస్ నేతలు మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, మలిదశ ఉద్యమకారుడు కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు, కాంగ్రెస్ నాయకులు బోయ మురళి అన్నారు. ఇటీవల మండల పరిషత్ అధ్యక్ష అధ్యక్ష పదవి కాలం ముగిసిన సందర్భంగా ఆయన ఛాంబర్ లో కిచ్చారెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందజేసి శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధికి ప్రాధాన్య కల్పించిన ఎంపీపీ ఐదేళ్ల పదవీకాలంలో అభివృద్ధికి పాటుపడ్డాడని అన్నారు. ప్రతి గ్రామంలో సిసి రహదారులు డ్రైనేజీ వ్యవస్థ త్రాగునీటి సరఫరా బోర్ల ఏర్పాటు వంటి మౌలిక వసతులు కలపడంలో నిరంతరం కిచ్చారెడ్డి కృషి చేశారని ఆయన సేవలకు ప్రజల తరపున వారు కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమయ్యే ఎంపీపీ రాబోవు రోజులలో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి ప్రజల సేవకు అంకితం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో , మెగా రెడ్డి యువ సైన్యం, వంశ మౌని మోహన్, ఆర్.టి కిరణ్, పోలేపల్లి మోహన్ రాజ్, ఏటీఎం మహేందర్, సుగూరు భాస్కర్, ప్రవీణ్, బీసన్న, చుక్క చింటూ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# మరణించిన కుటుంబాలకు ఎమ్మెల్యే భరోసా!!

## వనపర్తి నియోజకవర్గం లో పేద ప్రజలు ఆదుకున్న ఎమ్మెల్యే!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో/**జూలై(4) (గౌతమ్ న్యూస్):** వనపర్తి పట్టణంలో 23వ వార్డుకు చెందిన బక్కమ్మ గారు ఈరోజు మరణించడం జరిగింది స్థానిక కౌన్సిలర్ భువనేశ్వరి శ్యామ్ ఎమ్మెల్యే గౌరవ తూడి



మేఘా రెడ్డి సమాచారం ఇవ్వగా మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య గారు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచందర్ గారు కౌన్సిలర్స్ లక్ష్మీ రవి యాదవ్ నక్క రాములు, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, కురుమూర్తి పెంటయ్య, మన్యం, నరసింహ ,అందరు కలిసి మరణించిన బక్కమ్మ గారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగిందని సోషల్ మీడియా కన్వీనర్ టిపిసిసి నాయకుడు ద్యారపోగు వెంకటేష్ తెలిపారు, వనపర్తి పట్టణంలో 2వ వార్డుకు చెందిన అశోక్ అనారోగ్యంతో మరణించడం జరిగింది వార్డుకు చెందిన రంజిత్ ఎమ్మెల్యే గౌరవ తూడి మేఘా రెడ్డి గారికి సమాచారం ఇవ్వగా మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య గారు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచందర్ గారు కౌన్సిలర్స్ లక్ష్మీ రవి యాదవ్ నక్క రాములు, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, రాజు, బాలు, రాజేష్ శెట్టి, కలిసి మరణించిన అశోక్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది,

# సీత్లా (దాటుడు)బంజారాలు పవిత్రంగా జరుపుకునే పండుగ

## బంజారాలు ఏకతాటిపై రావాలి

## ఆర్.సి.సి ఫౌండర్, చైర్మన్ రేవంత్ రాథోడ్



మానుకోట/వరంగల్/**జూలై(4) (గౌతమ్ న్యూస్):** బంజారాలు ఎంతో పవిత్రంగా జరుపుకునే సీత్లా (దాటుడు) పండుగను వేర్వేరు తేదీల్లో కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా జులై నెల 9 న మంగళవారమే జరుపుకుని ఐక్యతను చాటాలని ఆర్.సి.సి ఫౌండర్ మరియు చైర్మన్



రేవంత్ రాథోడ్ కోరారు. ఈ మేరకు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బంజారాలు ఏడుగురు అమ్మవార్లు కాళిక మాత, తులజ భవానీ, మేరమ (జగదాంబమాత), సీతమ్మ మాత, మంత్రాల్ మాత, హింగ్లాజ్ మాత, ద్వాల్ అంగల్ యాడీలను కొలువు దీర్చి పంటపైర్లు, గోసంపద బాగుండాలని దేశ వ్యాప్తంగా ఆషాఢమాసంలో శుక్ల పక్షం మొదటి, లేదా రెండో మంగళవారం సీత్ల పండుగను జరుపుకుంటారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ మాసంలో వచ్చే నాలుగు మంగళ వారాల్లో వేర్వేరుగా దాటుడు పండుగ జరుపు కుంటున్నారని, ఇక నుంచి బంజారాలు అందరూ ఒక్కటై జులై నెల 9 న సీత్ల పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# రామస్ స్కూల్ ను సందర్శించి, టెలిఫోన్ క్వార్టర్స్ మున్సిపాలిటీ క్వార్టర్స్ ను పరిశీలించి

## 22, 36 వార్డ్ లలో 25 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్




మానుకోట జిల్లా /**జూలై(4) (గౌతమ్ న్యూస్):** మహబూబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కంకర బోర్డ్ లో గల రామస్ స్కూలు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ సందర్శించి, ఈ సందర్భంగా సిపిఐ



మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి రామస్ పాఠశాల ఉపాధ్యాయులు స్కూల్ శిథిలావస్థలో ఉన్నదని నిధులు కేటాయించాలని స్కూల్లో నెలకొన్న సమస్యలన్నింటినీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ స్పందించి మాట్లాడుతూ నూతన భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని పాఠశాలలో ఉన్న చిన్న చిన్న సమస్యలన్నీ పరిష్కారం చేస్తానని అన్నారు. రామస్ పాఠశాల ప్రక్కనే ఉన్న బిఎస్ఎన్ఎల్ టవర్స్ ను సందర్శించి నిరుపయోగంగా ఉన్న బిఎస్ఎన్ఎల్ టవర్ ను వినియోగంలోకి తీసుకురావడం వల్ల పేద ప్రజలకు ఉపయోగపడుతుందని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సారధి రెడ్డి ఎమ్మెల్యే కి వివరించారు. పక్కనే ఉన్న పాత మున్సిపల్ క్వార్టర్స్ ను స్థలాన్ని కూడా అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. అదేవిధంగా 22, 36 వార్డులలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో వీటన్నిటిని పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్, మాజీ వార్డు సభ్యుడు ఎగ్బాల్ ఆఫీస్ అన్సారి, ఖలీల్, అక్రమ్, రియాజ్, బాబు, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వెలుగు శ్రావణ్, వీరవెల్లి రవి, రవిచంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/**జూలై(4) (గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం కలెక్టరేట్ : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం బిసి సంక్షేమ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, విముక్తి పోరాటాన్ని చేసిన.ల్ మహనీయుడు కొమురయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం మాట వినపడగానే మొట్ట మొదట గుర్తుకొచ్చేది దొడ్డి కొమురయ్య పేరేనని ఆయన తెలిపారు. దొరల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీరుడు దొడ్డి కొమురయ్య అని చెప్పారు.వరంగల్ జిల్లాలోని సాధారణ గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య తెలంగాణ మహోన్నత ఉద్యమానికి ఆధ్యుడయ్యాడని అన్నారు .తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుగా ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమానికి ఊపిరి పోసాడని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, బీసీ సంక్షేమ అధికారిని ఇందిర, జిల్లా ఉపాధి కల్పనాధికారి వేల్పుల విజేత, పరిపాలన అధికారి గన్య, కురుమ సంఘ సభ్యులు సిహెచ్ సాయిలు, జి కిరణ్ కుమార్, కొల్లి సాయికుమార్, పోలే జగదీష్, కోటిలింగం, రాజ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గూగులోత్ బాల్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన

## ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్



మానుకోట జిల్లా /**జూలై(4) (గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ మండల కేంద్రంలోని పర్వతగిరి, సోమ్లు తండాకు చెందిన గూగులోతు బాల్య అకాల మరణం చెందడంతో వారి యొక్క పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్. బాల్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే వారి యొక్క కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకుంటామని వారికి అన్ని వేళల కాంగ్రెస్ పార్టీ అండదండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ ఇస్లావత్ బాలాజీ, ఎంపీటీసీలు భూక్యా రామచందర్ నాయక్, వెంకట్ రెడ్డి, భూక్యా సీతారామ్, కుటుంబ సభ్యులు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం అస్థిత్వాన్ని కాపాడాలి

## ఆంధ్రాలో విలీనం చేసిన ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాలి.

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి /**జూలై(4) (గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : దక్షణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం ప్రాంత అస్తిత్వాన్ని కాపాడే భాద్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని, అభివృద్ధికి ఆటంకంగా మారిన విభజనపై కేంద్రం ప్రభుత్వం స్పందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా డిమాండ్ చేశారు. ఆంధ్రలో విలీనం చేసిన కన్నాయిగూడెం, ఎటపాక, పిచ్చుకలపాడు, పురుషోత్తమపట్నం, గుండాల పంచాయతీలను తిరిగి తెలంగాణ రాష్ట్రంలో విలీన చేయాలనే అంశంపై గురువారం 'శేషగిరిభవన్'లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని భద్రాది కొత్తగూడెం జిల్లాలో కొనసాగాల్సిన ఐదు పంచాయతీలను విడదీసి తీరని అన్యాయం చేశారన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలలో ముడిపడి ఉన్న ఈ ప్రాంత ప్రజలను ఏకపక్షంగా వేరుచేసి భద్రాచలం డివిజన్ను మూడు మండలాలకే పరిమితం చేశారన్నారు. పంచాయతీల పున:విలీనంకోసం ప్రజల నుంచి డిమాండ్ కేంద్రప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమైందన్నారు. భద్రాచలం అభివృద్ధికి, ఈ ప్రాంత గిరిజనుల సంక్షేమానికి ఆటంకంగా మారిన ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాలని, భద్రాచలం అభివృద్ధికి వంద కోట్ల బడ్జెట్ కేటాయించాలని, ఈ బడ్జెట్ సమావేశాల్లోని ఐదు పంచాయతీలను తెలంగాణలో కలుపుతూ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలని సాబీర్ డిమాండ్ చేశారు.

# సింగరేణి పివికె 5 ఇంక్లైన్ లో గేట్ మీటింగ్ నిర్వహించి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి

## సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ )

## రాష్ట్ర అదరపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/**జూలై(4) (గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : సింగరేణి పీవీకే 5 ఇంక్లైన్ పిట్ సెక్రెటరీ హుమాయూన్ అధ్యక్షతన గేట్ మీటింగ్ పెట్టడం జరిగింది ఈ మీటింగ్ ఉద్దేశము సింగరేణికు సంబంధించిన బ్లాక్ లను వేలం వెయ్యకుండా సింగరేణి సంస్థకు అప్పజెప్పాలని విషయంపై మాట్లాడడానికి ఏఐటీయూసీ అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిరియాల రంగయ్య కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ మల్లికార్జున్ రావు, ప్రధాన సలహాదారులు శేషయ్య హాజరై 5 తారీకు కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా మరియు 6 తారీకు నుండి 12 తారీకు వరకు నిరసన దీక్షలు చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా వికె వర్క్ షాప్ ఫిట్ సెక్రెటరీ మధు కృష్ణ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ లో పాల్గొన్న కొత్తగూడెం ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి జక్కుల గట్టయ్య, సందే బోయిన శ్రీనివాస్, గుమ్మడి మురళి, పీవీకే 5 ఇంక్లైన్ మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ రాజేశ్వ రావు, ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, రామకృష్ణ ఫోర్ మెన్, కుమార కృష్ణ, , ఈ అనిల్, ధారావత్ శివ, కే రామచందర్, రమణ, భాస్కర్, రాకేష్, నారాయణ, రాయలింగు, సాయి, మునవర్, అక్బర్, సంతానం, శ్రీనివాస్ ఎలక్ట్రిషన్, సుభాష్ , పరమేష్, విక్రమ్, శ్రీనివాస్, బాబురావు, లక్ష్మణ్, భూక్య రమేష్, సావటి స్వామి, కుమార్ రావు, క్రాంతి, దేవ్ సింగ్, మనీష్, లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాను సందర్శించిన ఎం.తిరుమలరావు జిఎం (ఈ-ఎం) సి.హెచ్.పి

## ఘనంగా సన్మానించిన సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలెం రాజు.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/**జూలై(4) (గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం :నూతనంగా పదోన్నతి పొంది బదిలీ పై వచ్చిన ఎం. తిరుమలరావు, జిఎం (ఈ-ఎం) సి.హెచ్.పి. కార్పొరేట్ మొదటిసారిగా జిఎం (ఈ-ఎం) సి.హెచ్.పి.గా కొత్తగూడెం ఏరియాలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పుష్పగుచ్చం మరియు శాలువాతో సన్మానించి స్వాగతించారు. తదనంతరం కొత్తగూడెం ఏరియాలోని సి.హెచ్.పి ల పనితీరు వివరములను కొత్తగూడెం ఏరియా ఇంజనీర్ వి.దుర్గాప్రసాద్ వివరించడం జరిగింది. అనంతరం జిఎం (ఈ-ఎం) సి.హెచ్.పి. కార్పొరేట్ గారు జేవీఆర్ సి.హెచ్.పిని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జిఎం గారితో పాటు ఎస్ ఓ టు జి ఎం జి వి కోటిరెడ్డి, ఏజీఎం(ఈ-ఎం) వి. దుర్గాప్రసాద్, ప్రాజెక్ట్ ఆఫీసర్, జీకేఓసి ఎం. శ్రీ రమేష్, డిజిఎం (సర్వే) ఎస్. సదానందం, ఎస్ఈ (ఈ-ఎం) బి.మాధవ్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకుల

# అక్రమ అరెస్ట్ లను ఖండించండి

## ఏఐవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కే ఖయ్యూమ్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/**జూలై(4) (గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రామవరం పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో అరెస్ట్ చేసిన ఏఐవైఎఫ్, ఏఐ ఎస్ఎఫ్ నాయకులను బేషరతుగా విడుదల చేయాలని ఏఐవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే ఖయ్యూం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి. ప్రభుత్వ విద్యాసంస్థల మూసివేతను ఆపాలి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్ష నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలి ఎన్టీఏ వంటి హేతుబద్ధత లేని సంస్థలను రద్దు చేయాలి మెడికల్ సీట్ల భర్తీ రాష్ట్రాలకే వదిలేయాలని నీట్ పరీక్ష తిరిగి నిర్వహించాలని ఏఐవైఎఫ్ నాయకులు ఎస్ కె రసూల్, ఎస్ కె సల్మాన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు మజ్జిగ రణధీర్, హేమంత్ డిమాండ్ చేసారు.

# 6వేల విలువైన మద్యాన్ని స్వాధీనం



మెటీపల్లి /**జూలై(4) (గౌతమ్ న్యూస్):** పట్టణం వెల్లుల్ల రోడ్డులోని హరిప్రియ కిరాణంలో మద్యం అమ్ముతున్నారనే సమాచారంతో తనిఖీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా 6వేల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకొని..నిర్వాహకుడు దనాల కోట లక్మి నర్సయ్య పై కేసు నమోదు చేశాం. సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్ ఐ చిరంజీవి తెలిపారు..

# ఘనంగా దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి నిర్వహించిన

## జిల్లా అధ్యక్షులు చీర అశోక్ కురుమ



మానుకోట జిల్లా /**జూలై(4) (గౌతమ్ న్యూస్):** మానుకోట జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో గురువారం దొడ్డి కొమురయ్య కురుమ 78వ వర్ధంతి సందర్భంగా నెహ్రూ సెంటర్ లో వర్ధంతి నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు చీర అశోక్ కురుమ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య రజాకార్లకు దొరలకు పెత్తందారులకు వ్యతిరేకంగా రైతాంగ పోరాటం చేయడం, అంతేకాకుండా వెట్టి చాకిరి విముక్తి కోసం తమ ప్రాణాలను అర్పించారు. 1946లో పెత్తందారులు దొంగచాటుగా కొమురయ్య గొర్లు కాస్తుండగా కాల్చి చంపారు. దొడ్డి కొమురయ్య వీరమరణాన్ని తెలంగాణ వ్యాప్తంగా తెలంగాణ ప్రజలు తెలంగాణ యువత స్ఫూర్తిగా తీసుకొని, దొడ్డి కొమురయ్య ఆశయం నెరవేర్చాలని కోరుకుంటూ దొడ్డి కొమురయ్య వర్ధంతిని జయంతిని ప్రతి గ్రామాల్లో, ప్రతి జిల్లాలలో, మండల కేంద్రలలో నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌండ్ల యాదగిరి, ముదిగిరి కుమార్ స్వామి, మంగ ప్రభాకర్, బండి వెంకన్న, ముదిరి మల్లయ్య, గౌండ్ల కళ్యాణ్, కోరే రంజిత్, కుందే అశోక్, అన్న రమేష్, కురుమ కుల బంధువులు పాల్గొనడం జరిగింది.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
శుక్రవారం - 05 - జూలై - 2024

## అత్యవసర సమయంలో 18వ సారి రక్తదానం చేసిన పోలీస్ కానిస్టేబుల్ మునుకుంట్ల రాజు



**వరంగల్/జులై(4) (గౌతమ్ న్యూస్):** సంగెం గ్రామం , వరంగల్ జిల్లాకు చెందిన శ్రీ.శే మునుకుంట్ల శంకరయ్య - శ్రీ.శే వెంకటలక్ష్మి దంపతుల కుమారుడు " పోలీస్ హెడ్క్వార్టర్స్ లో విధులు నిర్వహిస్తున్న ఏ.ఆర్ 2009 బ్యాచ్ కి చెందిన వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ మునుకుంట్ల రాజు ". ఈరోజు ప్రశాంతి హాస్పిటల్ హనుమకొండలో చికిత్స పొందుతున్న భూపాలపల్లికి చెందిన మౌనిక కు డెలివరీ సమయంలో అత్యవసరంగా ఏబి పాజిటివ్ రక్తం అవసరం ఉండగా వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ మునుకుంట్ల రాజు వెంటనే స్పందించి , కాకతీయ వాలంటరీ బ్లడ్ సెంటర్ హనుమకొండలో 18వ సారి రక్తదానం చేయడం జరిగింది. 18వ సారి బ్లడ్ డొనేషన్ చేసిన మునుకుంట్ల రాజును తోటి 2009 బ్యాచ్ పోలీసు మిత్రులు మహేందర్ యాదవ్ , హరిబాబు , కార్తీక్ , రంజిత్ , రాజయ్య , మోహన్ , సుధాకర్ రెడ్డి , వెంకన్న , సందీప్ , బెల్సన్ , రాజు , అయూబ్ , ప్రశాంత్ , పోచయ్య , ప్రవీణ్ కుమార్ , బ్లడ్ డోనర్ , బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వీ , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా లు అభినందించడం జరిగింది.

## జర్నలిస్ట్ భాగ్య రావు మరణం టీవైజేఎఫ్ కు తీరని లోటు..

### టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు



**సంగారెడ్డి/జులై(4) (గౌతమ్ న్యూస్):** సంగారెడ్డి జిల్లా డాకూర్ గ్రామానికి చెందిన భాగ్య రావు కొంతకాలంగా జర్నలిస్టుగా, టీవైజేఎఫ్ నాయకుని పనిచేస్తూ అకాల మరణం చెందడం మా యూనియన్ కి తీరని లోటని టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు, టీవైజేఎఫ్ చాంబర్స్ కమిటీ చైర్మన్ పివి. ప్రభాకర్ రావు అన్నారు. గురువారం ఎన్ టీఎం 963 న్యూస్ ఛానల్ జర్నలిస్ట్ భాగ్య రావు స్వగరమునమైన డాకూర్ లో జరిగిన అంతక్రియలకు జితేందర్ రావు హాజరయ్యారు. భాగ్య రావు భౌతిక కాయంపై పూల దండను వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ తాపాన్ని ప్రకటిస్తూ ఎల్లప్పుడూ ఏ ఆపద వచ్చినా తమ యూనియన్ మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీవైజేఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చాపల సత్యం, నాయకులు నాగరాజు, శ్రీనివాస్, అర్జున్, టి.సంగమేశ్వర్, లోకేష్, రాజు, సంగమేశ్వర్ తో పాటు పలువురు రాజకీయ నాయకులు మృతుని స్నేహితులు పాల్గొన్నారు.

## శంషాబాద్ మండల్ విద్యా సంస్థల బంధు విజయవంతం

### నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలి



**శంషాబాద్ /జులై(4) (గౌతమ్ న్యూస్):** శంషాబాద్ మండల కేంద్రంలో విద్యాసంస్థల బంధు విజయవంతమైందని విద్యార్థి సంఘాల నాయకులు కె వై ప్రణయ్, వర్ధన్ అన్నారు పరీక్షల నిర్వహణలో ఎన్టిఏ విద్యాశాఖ మంత్రి పూర్తిగా విఫలం అయ్యారని నెట్ నీట్ పరీక్షల్లో జరిగిన అవకాతవకలు పేపర్ లీకేజ్ కు కేంద్ర బిందువైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని అందుకు బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఎన్టిఏ పనితీరు నీట్ నెట్ పరీక్షలు అక్రమాలు పేపర్ లీకేజ్ ని వ్యతిరేకిస్తూ గురువారం విద్యాసంస్థలు బంధు నిర్వహించారు న్యాయమైన సమర్థమైన పరీక్ష విధానాన్ని నిర్వహించడంలో ఎన్డీఏ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. నిరంతర ప్రశ్నాపత్రాల లీకేజీ పరీక్షల వాయిద్యాల్లో ఇది స్పష్టంగా కనిపించిందన్నారు. ఎక్కడ అన్యాయం జరిగిన తమ



పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. యుజిసి కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎన్టిఏ దేశంలోని లక్షణాలది మంది విద్యార్థుల జీవితాలతో పదేపదే ఆడుకుంటుందన్నారు 2017లో ఎన్టిఏ ప్రవేశపెట్టడంతో విద్య కేంద్రీకరణ ఎజంటను ముందుకు తీసుకురావడానికి ప్రయత్నించిందని గుర్తుకు చేశారు ఇది పూర్తిగా విఫలమైందని స్పష్టమైన తర్వాతే దాన్ని కూడా తొలగించడానికి వారు ఎందుకు వెనకడుగుతున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జాతీయ పరీక్షల సమగ్రహణం క్రిష్ చేయాలని విద్యాసంస్థల స్వయం ప్రతిపత్తిని కాపాడాలని వారన్నారు ప్రభుత్వ హక్కులు లాగేసుకొని విద్యపై పూర్తిగా నియంత్రణ కోసం కేంద్రం ప్రయత్నిస్తుందన్నారు నీట్ కౌన్సిలింగ్ వెంటనే ఆపేయాలని ఇటీవల అడ్మిషన్లు భర్తీకై నెట్ స్కోర్ కంపల్సరి నిబంధన వ్యక్తి చేయాలని వారు అన్నారు కేంద్ర రాష్ట్ర విద్యా సంస్థల్లో సమస్యలు తక్షణమే పరిష్కరించాలని వారు అన్నారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ వెంటనే విజయాలని నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు దోపిడీకి నియంత్రణ చట్టం చేసి అధిక ఫీజుల నియంత్రణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యూఐ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రాచమల్ల వర్ధన్, శంషాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు మణికంఠ, అభిలాష్,జగదీష్,అజయ్ ఎస్ఎఫ్ఐ నాయకులు సంధ్య, సోహెల్, తరుణ్, అర్జున్,సాయి తేజ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## శంషాబాద్ చౌదరి గూడ గ్రామంలో బొల్లె వాని చెరువుకు పొంచిఉన్న ముప్పు

### 111 జీవో నిబంధనలకు తూట్లు పట్టించుకోని అధికారులు



**శంషాబాద్ /జులై(4) (గౌతమ్ న్యూస్):** శంషాబాద్ మండల్ పరిధిలోని చౌదరి గుడా గ్రామంలో బొల్లె చెరువుకు పొంచి ఉన్న ముప్పు. ఫిర్యాదు ఇచ్చిన వెంటనే అవి అక్రమ నిర్మాణాలైతే చర్యలు తీసుకోవలసిన అధికారులు మీనా మేషాలు లెక్కిస్తున్నారు. అక్రమార్కులు అధికారుల అండదండలతో జోరుగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. ఫిర్యాదు చేసిన వాటిని బుట్టలు దాఖలు చేస్తున్నారు. కింది స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు అదే తంతు నడుస్తున్నది. ఫలితంగా అక్రమ నిర్మాణాలు ఎక్కడపడితే అక్కడే 111 జీవో కు తూట్లు పొడుస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులను అక్రమాలకు పాల్పడుతున్నారా అనే అనుమానం కలుగుతున్నది.



శంషాబాద్ మండల పరిధిలోని చౌదరి గూడ గ్రామ రెవెన్యూ లో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్నది. చౌదరిగూడ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 183 లో 3.20 ఎకరాల భూమిలో జీవో 111 నిబంధనలకు వ్యతిరేకంగా భారీ నిర్మాణాలు నిర్మిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. క్రింది భాగంలో ఉన్న బొల్లెవాని చెరువుకు వరద ప్రవాహాన్ని అడ్డుకుంటూ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల వల్ల చెరువుకు ప్రమాదం పొంచి ఉందని ఉపరితనంలో నిర్మిస్తున్న వాటిని కూల్చి వేయాలని ఇచ్చిన ఫిర్యాదులను అధికారులు పట్టించుకోవడం లేదు. స్థానిక పంచాయతీ కార్యదర్శి ఏ మాత్రం పట్టించుకోవడంలేదని మండల పంచాయతీ అధికారి ఆ తర్వాత డివిజనల్ జిల్లా పంచాయతీ అధికారికి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు శూన్యం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా తరువాత అధికారుల పాలనలో అక్రమ నిర్మాణాలు గతంలో ఎన్నడూ లేని విధంగా జోరుగా కొనసాగుతున్నాయి.

**అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి -**

**(తాళ్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు )**

111 జీవో పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి సంబంధిత అధికారులు వెనకడుగు వేస్తున్నారు. వారి చర్యలు అక్రమార్కులతో కుమ్మక్కైనట్లు కనిపిస్తున్నాయి. బొల్లె వాని చెరువు ఉపరితలంలో అక్రమ నిర్మాణం వల్ల చెరువుకు ప్రమాదం పొంచి ఉందని చర్యలు తీసుకోవాలని పలుమార్లు స్థానిక గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేసినా స్పందించలేదు. ఆ విషయంపై మండల పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశాను. తర్వాత రాజేంద్రనగర్ డి ఎల్ పి ఓ కు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడంలేదని నేరుగా డిపిఓ కు ఫిర్యాదు చేయడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి చౌదర్ గూడ గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఎంపీఓ, డి ఎల్ పి ఓ లపై విచారణ జరిపి తీసుకుంటామని, అక్రమ నిర్మాణాల అడ్డుకుంటామని చెప్పడం జరిగింది.



## దొడ్డి కొమరయ్య అమరత్వమే తెలంగాణ సాయుధ పోరాటానికి అంకురార్పణ

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా. సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి.



**భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/జులై(4) (గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం: భూస్వామ్య దోపిడి వ్యవస్థకు, పెత్తందారీ ఏకస్వామ్య పోకడలకు వ్యతిరేకంగా దొడ్డి కొమరయ్య చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, అయన అమరత్వం విముక్తి పోరాటాలకు ప్రేరణగా నిలుస్తోందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతిని సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. దొడ్డి కొమరయ్య చిత్ర పఠాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ మాట్లాడుతూ సామాన కుటుంబానికిచెందిన రెండు పదుల వయస్సు కూడా దాటని వయస్సులో నాటి నిజాం దురాగతాలకు, దొరల ఆరాచకాలకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో తెలంగాణ గడ్డపై ఒరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. కడవెండిలో రెవిన్యూ, పోలీసులతో ప్రజల నుంచి దాన్యానికి పన్ను విధించిన పరిస్థితిలో లెవీధాన్యాన్ని వసూలు చేయడాన్ని నిరసిస్తూ సాగిన వీరోచిత పోరాటంలో అగ్రభాగాన నిలిచి తుపాకీ తుటాలకు బలయ్యాడని, ఆయన మరణంతోనే తెలంగాణ సాయుధ పోరాటానికి అంకురార్పణ జరిగిందని, దొడ్డి కొమరయ్య మరణంతోనే నిజాం నాటి తెలంగాన అంతటా నిరసనలు ప్రారంభమై సాయుధ పోరాటంగా మారిందని గుర్తు చేశారు. దొర, భూస్వామ్య, పటేల్ పట్వారీ వ్యవస్థలను కూల్చడానికి కొమరయ్య మరణం విప్లవ రూపాన్ని తీసుకువచ్చిందన్నారు. నాటి అమర నేతల పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న పాలకులపై తిరగబడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు జక్కుల రాములు, పోగుల కోటేశ్వర్ రావు, తాళ్ల వెంకటేశ్వర్ రావు, ముక్కెర మురళి, కొచ్చర్ల జోసెఫ్, నదీమ్, రాకేష్, రజని కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పేపర్ లీకేజీలతో నష్టపోతున్న విద్యార్థులకు న్యాయం చేయకపోతే పార్లమెంటు ముట్టడిస్తాం

### దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ హన్మకొండలో విజయవంతం



**హన్మకొండ/జులై(4) (గౌతమ్ న్యూస్):** దేశంలో 10 సంవత్సరాల నుండి వివిధ పోటీ పరీక్షల పేపర్లు 65 వరకు లీకేజీలు జరిగినప్పటికీ పేపర్ లీకేజీలను అరికట్టి దేశంలోని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పూర్తిస్థాయి భరోసా కల్పించడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్, ఎన్.ఎస్.యు.ఐ, పి.డి.ఎస్.యు, ఎస్ఎఫ్ఐ, పి.డి.ఎస్.యు, యు.ఎస్. ఎఫ్.ఐ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ కార్యక్రమం హనుమకొండ జిల్లాలో ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించగా, ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులు తరగతులను బహిష్కరించి విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా

**విద్యార్థి సంఘాల నాయకులు**

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు పల్లకొండ సతీష్, పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నరసింహారావు, ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాచకొండ రంజిత్, యుఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలవత్ రాజేష్, పి.డి.ఎస్.యు. జిల్లా కార్యదర్శి బాశ బోయిన వేణు రాజ్ లు మాట్లాడుతూ దేశంలోని పేదవర్గాలను ఉన్నత మరియు వైద్య విద్యకు దూరం చేసే కుట్రలో భాగంగానే నీట్ మరియు యూజీసీ నెట్ పేపర్ల లీకేజీలు జరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీల వలన పేద విద్యార్థులు నష్టపోతున్న మోడీ ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు?. దేశంలో పేపర్ లీకేజీ మాఫియా దోపిడీకి మోడీ ప్రభుత్వం వత్తాసు పలకడం



వల్లనే పేపర్ లీకేజీలమయం యదేచ్ఛగా కొనసాగుతున్నదని తెలిపారు. ఇప్పటికైనా దేశంలో పేపర్ లీకేజీ ఘటనలకు మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని, నీట్ మరియు యూజీసీ నెట్ పేపర్ లీకేజీ పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిచే విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని, పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పేపర్ లీక్ అయిన ప్రాంతాలను, సెంటర్లను గుర్తించి మళ్లీ పరీక్షలు నిర్వహించాలని, పేపర్ లీకేజీలతో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఏ) ని రద్దు చేసి, నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, అవసరమైతే విద్యార్థి, యువజన సంఘాలతో కలిసి దేశ పార్లమెంటును ముట్టడిస్తామని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల జిల్లా నాయకులు కుక్కల కుమార్ ,వేల్పుల చరణ్, కసర బోయిన రవితేజ, మహేష్, గణేష్, ముషీరఫ్, స్మృతిన్, ప్రణీత్, గణేష్ ,పవన్, పృథ్వీరాజ్, మానపాక చరణ్ ,వంశీ, శరత్, రంజిత్ , బాలగోని రాకేష్, మెరుగు రాజేష్, మహేష్ ఓమ్, జి .సురేష్ నాయక్, శివ కుమార్, అర్జున్ , జస్వంత్ వికాస్, రూపేష్, సాయి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ రెడ్డితో మీడియా అకాడమీకీ గౌరవం పెరిగింది

### దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

**నల్లగొండ/జులై(4) (గౌతమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి నియామకం ద్వారా ఆ సంస్థకు ఎంతో గౌరవం పెరిగిందని దేవరకొండ శాసన సభ్యులు బాలునాయక్ అన్నారు. నల్లగొండ జిల్లా కొండ మల్లేపల్లిలో స్థానిక విలేకరులు ఏర్పాటు చేసిన జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయాన్ని మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర





అధ్యక్షులు కె. విరాహత్ అలీలతో కలిసి గురువారం నాడు ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సమాజంలో ఉత్తమ పాత్రికేయులుగా, వర్కింగ్ జర్నలిస్ట్ ఉద్యమ నేతగా జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు గడించిన శ్రీనివాస్ రెడ్డి అనుభవాలు ఓ చరిత్ర అని బాలునాయక్ కొనియాడారు. ఎన్నో ప్రభుత్వాలు, ఎందరో ముఖ్యమంత్రులతో తత్సంబంధాలు కలిగివున్నప్పటికీ శ్రీనివాస్ రెడ్డి ఏనాడూ ఆ గర్వాన్ని ప్రదర్శించలేదని, సౌమ్యులుగా సాదాసీదా జీవితాన్ని గడపడం స్ఫూర్తి దాయకమన్నారు. ఎన్నికల సమయంలో తన నియోజకవర్గంలో జర్నలిస్టులకు ఇచ్చిన మాట తప్పేది లేదని, వీలైనంత తొందరలో ఇండ్లు, ఇంటి స్థలాలను అందించేందుకు చర్యలు చేపడతానని ఎమ్మెల్యే బాలునాయక్ భరోసా ఇచ్చారు. అలాగే మల్లేపల్లిలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలం, నిధులను మంజూరీ చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల ప్రధాన సమస్యల పరిష్కారానికి సియం రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు సానుకూలంగా ఉన్నారని, వారి సూచన మేరకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య పథకం, అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియకు కసరత్తు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. పవిత్రమైన మీడియా వృత్తిని అప్రతిష్ట పాలుచేసేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ మాట్లాడుతూ, దాదాపు యాభై యేండ్లుగా వర్కింగ్ జర్నలిస్టుల గొంతుకగా పోరాడుతున్న శ్రీనివాస్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ గా నియామకం కావడం ద్వారా రాష్ట్రంలో జర్నలిస్టులకు మంచి రోజులు వచ్చినట్లు తాము భావిస్తున్నామన్నారు. అనునిత్యం జర్నలిస్టుల సంక్షేమాన్ని ఆకాంక్షించే ఆయన సారథ్యంలో జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఏర్పడిందని విరాహత్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మల్లేపల్లి ఎంపిపి అధ్యక్షురాలు రేఖ శ్రీధర్ రెడ్డి, యూనియన్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు జి. కృష్ణారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

### దేశ విద్యారంగాన్ని అబాసుపాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం. నీట్ స్కామ్ పై సమగ్ర విచారణ జరిపించాలి. నీట్ రద్దు చేయడం ద్వారా నష్టపోయిన అభ్యర్థులకు నష్టపరిహారం చెల్లించాలి. దేశంలో పాఠశాలల మూసివేతను ఆపాలి ప్రైవేట్, కార్పోరేట్ ఫీజులను నియంత్రణ చేయాలి. నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.

**బయ్యారం/జులై(4) (గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం:..విద్యార్థి యువజన సంఘాల ఐక్యకార్యచరణ కమిటీ పిలుపులో భాగంగా గురువారం బయ్యారం మండల కేంద్రంలోని




పిడిఎస్యు ఆధ్వర్యంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు బంద్ విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా



ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ..... కేంద్రంలో లక్షల రూపాయలకు నీట్ పరీక్ష పత్రాలు లీకేజి చేసి 24 లక్షల మంది జీవితాలతో ఎన్టిఏ ఏజెన్సీ చెలగాటం ఆడిందని దేశవ్యాప్త ఆందోళనలు జరిగిన దేశ ప్రధాని ఇప్పటి వరకు స్పందించలేదని బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తున్న పరిస్థితి ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని అన్నారు. మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు విద్యార్థులకు సమాధానం చెప్పాలన్నారు. నీట్ నిర్వహణంలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ పరీక్షను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని కోచింగ్ సెంటర్లు పేరుతో కన్సల్టెన్సీల పేరుతో పేపర్ లికేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అమనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీ కి పాల్పడిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేసి నీట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజి పై సుప్రీంకోర్టు జడ్జి తో సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని భాధ్యత వహిస్తూ ఎన్టిఏ సంస్థను తక్షిణమే రద్దు చేసి నైతికంగా దేశ ప్రధాని కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్, ప్రసాద్, అఖిల్, హేమంత్, జైపాల్, సతీష్, సంతోష్, ప్రశాంత్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.



# మమ్మల్ని రిలీవ్ చేయండి.. తెలంగాణ ఉద్యోగుల వినతి



అమరావతి, జూలై 4: ఏపీ నుంచి తమను రిలీవ్ చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యోగులు వినతి చేస్తున్నారు. ప్రస్తుతం ఏపీలో 712 మంది స్థానికత ఉన్న ఉద్యోగులు పని చేస్తున్నారు. సచివాలయం, హెచ్‌వోడీలు, 9, 10వ షెడ్యూల్ సంస్థల్లో పని చేస్తున్న 224 మంది రాష్ట్ర కేడర్ ఉద్యోగులను కూడా రిలీవ్ చేయాలని ఏపీలోని తెలంగాణ ఉద్యోగులు కోరుతున్నారు. సీనియార్టీ కోల్పోయినా ఫర్వాలేదని.. తమను తమ రాష్ట్రానికి పంపాలని వారు విజ్ఞప్తి చేశారు. విభజన జరిగి పదేళ్లు అయినా స్థానికత ఆధారంగా తమను స్వరాష్ట్రానికి పంపకపోవడంపై తెలంగాణ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ విజ్ఞప్తులను పరిష్కరించాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎంప్లాయిస్ అభ్యర్థిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీలో తమ అంశంపై చర్చించాలని ఏపీలోని తెలంగాణ ఉద్యోగులు వినతి చేస్తున్నారు. కాగా... ఈ నెల 6వ తేదీన హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశంకానున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దీనిపై స్వయంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. అందుకు రేవంత్ అంగీకారం తెలిపారు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తి అయిన సందర్భంలో సంబంధిత అంశాలపై ముఖాముఖి చర్చించుకుందామని చంద్రబాబు ప్రతిపాదించారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం అధికారికంగా ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు.

# బిహార్‌లో కూలిన మరో బ్రిడ్జి.. 16 రోజుల్లో ఇది 10వ సంఘటన



ఢిల్లీ: బిహార్‌లో వంతెనలు కూలిపోయే పర్వం కొనసాగుతూనే ఉంది. అవి పేకమేడలా ఒకదాని తర్వాత మరొకటి కూలిపోతున్నాయి. గత 24 గంటల్లోనే సరన్ ప్రాంతంలో రెండు వంతెనలు కూలగా.. తాజాగా జులై 24న అలాంటి సంఘటన మరొకటి చోటు చేసుకుంది. 16 రోజుల్లో ఇది 10వ సంఘటన. ఈ వంతెనను 15 ఏళ్ల క్రితం నిర్మించారని.. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని జిల్లా మెజిస్ట్రేట్ అమన్ సమీర్ క్లారిటీ ఇచ్చారు. గండకి నదిపై నిర్మించిన ఈ వంతెన సరన్‌లోని కొన్ని గ్రామాలను సివాన్ జిల్లాతో కలుపుతుంది. "సరన్ ప్రాంతంలో గురువారం (జులై 4న) కూలిన చిన్న వంతెనను 15 ఏళ్ల క్రితం నిర్మించారు. ఈ వంతెన కూలిపోవడానికి కచ్చితమైన కారణాలేంటో ఇంకా తెలియరాలేదు. అయితే.. ఇటీవల అక్కడ డీసిల్టింగ్ పని జరిగింది. ఈ వంతెన కూలడానికి గల కారణాలు తెలుసుకునేందుకు విచారణ చేపట్టాం. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు" అని అమన్ సమీర్ మీడియాకు తెలిపారు. ఈమధ్య కాలంలో జిల్లాలో చిన్న వంతెనలు వరుసగా కూలిపోతున్నాయని.. అందుకు గల కారణాల్ని తెలుసుకునేందుకు ఉన్నస్థాయి విచారణకు ఆదేశించామని పేర్కొన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇదిలావుండగా.. జిల్లాలో గత కొన్ని రోజుల నుంచి భారీ వర్షం కురుస్తోందని, దాని వల్లే ఈ వంతెన కూలిపోయి ఉండొచ్చని స్థానికులు చెప్తున్నారు. కాగా.. గత 16 రోజుల్లో సివాన్, సరన్, మధుబని, అరారియా, తూర్పు చంపారన్, కిషన్‌గంజ్ జిల్లాల్లో కలుపుకొని మొత్తం 10 వంతెనలు కూలిపోయాయి. ఈ నేపథ్యంలోనే.. బిహార్ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటికే సీఎం నితీశ్ కుమార్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. పాత వంతెనలపై సర్వే నిర్వహించాలని.. తక్షణ మరమ్మత్తులు అవసరమయ్యే వాటిని గుర్తించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు నిర్మాణ శాఖ ఇప్పటికే వంతెన నిర్వహణ విధానాన్ని సిద్ధం చేసిందని, గ్రామీణ పనుల శాఖ తక్షణమే తన ప్రణాళికను రూపొందించాలని ఆయన చెప్పారు.

## వాయు కాలుష్యం ప్రభావం.. ఈ నగరాల్లో 33 వేల మంది మృతి



ఢిల్లీ: దేశంలోని 10 నగరాల్లో ఏటా వాయుకాలుష్యంతో దాదాపు 33వేల మరణాలు సంభవిస్తున్నాయని లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ నివేదిక వెల్లడించింది. స్వచ్ఛమైన వాయు ప్రమాణాలు, ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలు సూచించిన ప్రతీ క్యూబిక్ మీటర్ గాలిలో 15 మైక్రోగ్రాముల కన్నా ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. కాలుష్యం బారి నుంచి దేశ పౌరులను రక్షించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలు పాటించాలని ఆ నివేదిక సూచించింది. 10 నగరాల్లో 2.5 ఎక్స్‌పోజర్, 2008-2019 మధ్య రోజూ వారీ మరణాల గణాంకాలతో డేటా రూపొందించారు. ప్రస్తుతం తక్కువ స్థాయి వాయు నాణ్యత దేశంలో రోజువారీ మరణాల రేటును పెంచుతోందని అధ్యయనం కనుగొంది. 10 నగరాలైన.. అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, కోల్‌కతా, ముంబయి, పుణె, సిమ్లా, వారణాసిలో సంవత్సరానికి 33 వేల మరణాలు చోటు చేసుకుంటున్నాయని నివేదిక పేర్కొంది. డబ్ల్యూహెచ్‌ఓ మార్గదర్శకాల కంటే ఎక్కువగా ఉన్న వాయుకాలుష్య స్థాయిలే ఇందుకు కారణమని తేల్చేసింది. ఆర్థిక రాజధాని ముంబయి, బెంగళూరు, కోల్‌కతా, చెన్నైల్లో వాయు కాలుష్యం అధికంగా లేదని చెప్పుతున్నప్పటికీ మరణాలు నమోదవుతున్నట్లు పేర్కొంది. ప్రభుత్వాలు జాతీయ వాయు నాణ్యత ప్రమాణాలను కఠినతరం చేయాలని సూచించింది. 2008-2019 మధ్య10 నగరాల్లో మొత్తం మరణాలలో 7.2 శాతం కాలుష్యం కారణంగా నమోదైన మరణాలుగా పేర్కొంది. ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రత అధికంగా ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. అధిక మరణాలు ఇక్కడే సంభవిస్తున్నాయని నివేదించింది. ఇక్కడ ఏటా కాలుష్యం ప్రభావంతో 12 వేలకుపైగా మరణాలు సంభవిస్తున్నాయని వెల్లడించింది. ఆ తర్వాత స్థానాల్లో వారణాసి, ముంబయి, కోల్‌కతా, చెన్నై, బెంగళూర్ వంటి నగరాలు ఉన్నాయి. సిమ్లాలో అత్యల్ప వాయు కాలుష్యం నమోదవుతున్నాయి. సస్టైనబుల్ ఫ్యూచర్స్ కోలాబరేటివ్, అశోకా యూనివర్సిటీ, సెంటర్ ఫర్ క్రానిక్ డిసీజ్ కంట్రోల్, స్వీడన్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్, హార్వర్డ్, బోస్టన్ విశ్వవిద్యాలయాలు, ఇతర పరిశోధకులు ఈ అధ్యయనాన్ని నిర్వహించారు.

## ఎట్టకేలకు స్వదేశానికి టీమిండియా-ఘనస్వాగతం-ప్రధాని మోడీతో భేటీ.!



అమరావతి: అమెరికా-వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇచ్చిన టీ20 వరల్డ్ కప్ టైటిల్ విజేతగా నిలిచిన టీమిండియా క్రికెటర్లు ఇవాళ ఉదయం ఢిల్లీకి చేరుకున్నారు. ప్రతికూల వాతావరణం కారణంగా రెండు రోజులుగా బార్బడోస్ లోనే ఉండిపోయిన వీరు.. ఇవాళ ఉదయం ఢిల్లీకి వచ్చారు. ఉదయం 6:05 గంటలకు టీ20 ప్రపంచ ఛాంపియన్‌లతో కూడిన ఎయిరిండియా విమానం న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగింది. ఉదయం 7:00 గంటలకు రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత జట్టు విమానాశ్రయం నుండి బయటకు వెళ్లి వారి టీమ్ బస్సు ఎక్కింది. జట్టులోని ఇతర సభ్యులు ముందుగా జట్టు బస్సు ఎక్కగా, కెప్టెన్ రోహిత్ చేతిలో టీ20 ప్రపంచ కప్ ట్రోఫీతో బయటికి వెళ్లాడు. జగజ్జేతగా నిలిచి స్వదేశానికి చేరుకున్న భారత క్రికెటర్లను స్వాగతిస్తూ అభిమానులు సందడి చేశారు. దీంతో క్రికెటర్లు కూడా అభిమానులతో కలిసి కాసేపు చిందేశారు. అనంతరం వీరు ప్రధాని మోడీ నివాసానికి చేరుకున్నారు.భేటీ మోడీతో అయి టీ20 వరల్డ్ కప్ విజయాన్ని ఆయనకు వివరించారు. దీంతో మోడీ కూడా వీరిని అభినందనలతో ముంచెత్తారు. బార్బడోస్ లో తుపాను కారణంగా చిక్కుకుపోవడంపై ప్రధాని మోడీ క్రికెటర్లను ఆరా తీసినట్లు తెలుస్తోంది. మోడీతో భేటీ తర్వాత క్రికెటర్లు ముంబైకి బయలుదేరి వెళ్లనున్నారు. సాయంత్రం బీసీసీఐ ఆధ్వర్యంలో వీరికి సన్మానం జరగనుంది. ఇప్పటికే వరల్డ్ కప్ గెలిచిన టీమ్ కు బీసీసీఐ రూ.125 కోట్ల భారీ నజరానా ప్రకటించింది.

# మిషన్ భగీరథ ప్రకటనలు బోగస్ వేనా?

తాగునీరు అందడం లేదనిమీ శాఖనుంచే ప్రతిపాదనలు ఇస్తారేం?

అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నలు

ఇంటింటి సర్వే నివేదికలు స్థానిక ఎమ్మెల్యేలకు ఇవ్వాలని సూచన

రికార్డుల్లో మిషన్ భగీరథ సరఫరాగా చూపిస్తున్నారు: కోమటిరెడ్డి



హైదరాబాద్: 'మిషన్ భగీరథ పథకం కింద అన్ని గ్రామాలకు తాగునీటి సరఫరా జరుగుతోందని సర్పంచుల సంతకాలతో గతంలో అసెంబ్లీలో ప్రకటించడం బోగస్ అని భావించాలా'అని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. రాష్టంలో నీటి ఎద్దడి లేదని ఆనాడు ప్రకటనతో పాటు, ఈ మేరకు గతంలో కేంద్రానికి నివేదిక పంపడం వంటి అంశాలపై ప్రశ్నించారు. 'రాష్ట్రంలోని 23,824 ఆవాసాలకు 1,156 ఆవాసాల్లో 50 శాతం నీళ్లు ఇవ్వగలుగుతున్నామని, ఆలేరు, భువనగిరి, నల్లగొండ నియోజకవర్గాల్లోని కొన్ని ప్రాంతాలకు తాగునీరు అందడం లేదని, నిధులు కావాలని మీ శాఖ నుంచే ఫైల్ రావడం ఏమిటీ?'అని అధికారులను డిప్యూటీ సీఎం నిలదీశారు. బుధవారం సచివాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి మిషన్ భగీరథ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయా అంశాలు చర్చకు వచ్చాయి. ఈ పథకం కింద తాగునీటి సరఫరాపై ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్వే ఎప్పుడు పూర్తవుతుందని భట్టి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే పూర్తికాగానే రాష్ట్రంలోని అందరు ఎమ్మెల్యేలకు ఆ నివేదికలు అందజేసి... తాగునీరు అందుతుందన్న విషయాన్ని వారి ద్వారా నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. రూ.42 వేల కోట్లు ఖర్చు చేసినా ఇంకా తాగునీటి ఎద్దడి ఉండటం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని మున్సిపాలిటీలకు హైదరాబాద్ మెట్రో నుంచి తాగునీటిని సరఫరా చేస్తుండగా, ఆయా మున్సిపాలిటీలు మిషన్ భగీరథ కింద మంచినీరు సరఫరా చేస్తున్నట్టు రికార్డుల్లో ఎందుకు చూపిస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ప్రశ్నించారు.

కా ర్మికుల జీతాలు పెండింగ్‌లో ఎందుకు?

ఈ పథకం కింద పనిచేస్తున్న సిబ్బంది జీతాలు నెలల తరబడి ఎందుకు పెండింగ్‌లో ఉంటున్నాయని అధికారులను భట్టి ప్రశ్నించారు. 'ఒక్కో ప్రాంతంలో ఒక్కోరకంగా కా ర్మికుల వేతనాలు ఉంటున్నాయి, రూ.8 వేల నుంచి రూ.13 వేల వరకు అందుతున్నట్టు నాకు సమాచారం ఉంది. ప్రభుత్వం అందిస్తున్న వేతనాల నిధుల్లో ఎక్కువ మొత్తం ఏజెన్సీలు కట్ చేసుకుని భగీరథ కార్మికులకు తక్కువ జీతాలు ఇస్తున్నారు. దీనిపై సమీక్ష చేయాలి'అని అధికారులను ఆదేశించారు. భగీరథ కా ర్మికులకు రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకంగా వేతనాలు ఉండేలా ఫిక్స్ చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, మెంబర్ సెక్రటరీ, టీఎస్ ఫైనాన్స్ కమిషన్ స్మిత సబర్వాల్, స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ పాల్గొన్నారు.

# వినాశనపు ఒడ్డున ప్రపంచం.. ఆకలి కంటే అణ్వాయుధాలే మిన్నా..?



ఢిల్లీ : ఆయుధ సంపత్తిని పెంచుకునేందుకు, ఆధునికీకరించుకునేందుకు ఈ దేశాలు (భారత్ సహా) గత ఏడాది ఏకంగా 9,100 కోట్ల డాలర్లు ఖర్చు పెట్టాయి. రష్యా, అమెరికా వద్ద ఉన్నన్ని ఖండాంతర క్షిపణులను సిద్ధం చేసేందుకు చైనా ప్రయత్నిస్తోందని కూడా ఈ నివేదిక తెలియజేస్తోంది. ఇది దక్షిణాసియాకు క్షేమకరం కాకపోగా, పరోక్షంగా భారత్‌కు కూడా ముప్పే. శక్తిమంతమైన దేశాల మధ్య వ్యూహాత్మక అంశాల విషయంలో సమాచార వినిమయం జరగకపోవడం ఈ పరిస్థితికి కారణం. కనుచూపు మేరలో ఇది మెరుగుపడే సూచనలూ లేకపోవడం ఆందోళనకరం. ప్రపంచ వినాశనానికి హేతువు కాగల అణ్వస్త్రాలు మరోసారి పడగ విప్పుతున్నాయి. గత నెల పదిహేడున విడుదలైన రెండు అంతర్జాతీయ స్థాయి నివేదికలు ఈ విషయాన్నే స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచ భద్రతను సవాలు చేస్తున్నాయి. మొదటి రిపోర్టును ఇంటర్నేషనల్ క్యాంపెయిన్ టు అబాలిష్ న్యూక్లియర్ వెపన్స్(ఐసీఏఎన్ ) విడుదల చేయగా.. రెండోదాన్ని స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్(ఎస్ఐపీఆర్ఐ-సిప్రి) విడుదల చేసింది. రెండింటిలోని సమాచారం మానవాళిని హెచ్చరించేది మాత్రమే కాదు.. భయపెట్టేది కూడా.

ఆకలి కంటే అణ్వాయుధాలే మిన్నా?

ఐసీఏఎన్ రిపోర్టు ప్రకారం, ప్రపంచం మొత్తమ్మీద అణ్వాయుధ సామర్థ్యమున్న తొమ్మిది దేశాలు (అమెరికా, యూకే, రష్యా, చైనా, ఫ్రాన్స్, ఇండియా, ఇజ్రాయెల్, పాకిస్తాన్ , ఉత్తర కొరియా) తమ ఆయుధ సంపత్తిని పెంచుకునేందుకు, ఆధునికీకరించుకునేందుకు గత ఏడాది ఎకాఎకి 9,100 కోట్ల డాలర్లు ఖర్చు పెట్టాయి. అన్ని దేశాల సమర్థింపు ఒక్కటే... 'ఇతరుల' నుంచి ముప్పు ఉందని! 2023లో అందరూ ఊహించినట్టుగానే అమెరికా అత్యధికంగా 5,150 కోట్ల డాలర్లు అణ్వాయుధాలపై ఖర్చు చేయగా... చైనా (1,180 కోట్ల డాలర్లు), రష్యా (830 కోట్ల డాలర్లు) ఖర్చు చేసినట్లు ఐసీఏఎన్ నివేదిక తెలిపింది. 'గత ఏడాది ఈ తొమ్మిది దేశాలు కలిసికట్టుగా ప్రతి సెకనుకు సుమారు రెండున్నర లక్షల రూపాయలు ఖర్చు పెట్టాయి' అని ఐసీఏఎన్ డైరెక్టర్ మెలిస్సా పార్క్ తెలిపారు. ఈ మొత్తం ప్రపంచం మొత్తమ్మీద ఆకలిని అంతం చేసేందుకు అవసరమయ్యే నిధులకంటే చాలా ఎక్కువని ఆమె వివరించారు. ఇంత మొత్తాన్ని మొక్కలు నాటేందుకు ఉపయోగించి ఉంటే ఒక్కో నిమిషానికి కనీసం పది లక్షల మొక్కలు నాటి ఉండవచ్చు అని మెలిస్సా అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావం కారణంగా భూమ్మీద మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతున్న ఈ తరుణంలో ఇంత పెద్ద ఎత్తున మొక్కలు నాటే అంశాన్ని ఎత్తడం ఎంతైనా మంచి విషయమే కదా? ఈ ఏడాది వేసవి ఎంత మంట పుట్టించిందో, వడగాడ్పులకు ఎంతమంది మరణించారో మనకు తెలియంది కాదు. మనుషుల నిష్పత్తితో పోల్చినప్పుడు ఉండాల్సినన్ని వృక్షాలు లేకపోవడం వల్ల చాలా దేశాలు అనేక వాతావరణ సంబంధ సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఈ అంశంలో పెద్ద దేశాల్లోకీ ఇండియా అత్యంత ఎక్కువగా ప్రభావితం అవుతోంది. సిప్రి ఇయర్‌బుక్-2024 అంతర్జాతీయంగా భద్రత విషయంలో వస్తున్న మార్పులేమిటి? ఆయుధాలు, టెక్నాలజీ రంగాల్లోని ముఖ్య పరిణామాలు ఏమిటి? అనేది సమగ్రంగా వివరిస్తుంది. దేశాల మిలిటరీ పెడుతున్న ఖర్చులు, ఆయుధాల ఉత్పత్తి, వ్యాపారాలతోపాటు ప్రపంచవ్యాప్తంగా సాగుతున్న ఘర్షణలను కూడా ఈ ఇయర్ బుక్ వివరిస్తుంది. సంప్రదాయ ఆయుధాలతోపాటు అణ్వస్త్రాలు, జీవ, రసాయన ఆయుధాలపై కూడా ఇది దృష్టి పెడుతుంది. అణ్వాయుధాలకు సంబంధించి ఇందులో దాదాపు వంద పేజీల విలువైన సమాచారాన్ని పొందుపరిచారు.

పెరిగిన చైనా అణ్వాయుధాలు..

సిప్రి నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా అణ్వాయుధాల సంఖ్య మాత్రమే కాదు... అందులో రకాలు కూడా పెరిగాయి. మొత్తం తొమ్మిది దేశాలు అణ్వాయుధాల ద్వారా మాత్రమే తమ జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవచ్చునని అనుకుంటున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్నే తీసుకోండి. హద్దులు దాటొద్దని నాటోను హెచ్చరించేందుకు రష్యా అణ్వాయుధాలను వాడేందుకు వెనుకాడమని చెబితే... బదులుగా నాటో, అమెరికా కూడా అణ్వస్త్రాలతో యుద్ధానికి సిద్ధమన్నట్టు కాలు దువ్వుతున్నాయి. 2024 జనవరి నాటికి తొమ్మిది అణ్వాయుధ దేశాల(ఎన్9) దగ్గర దాదాపు 12,121 అణ్వస్త్రాలు ఉన్నాయని సిప్రి నివేదిక చెబుతోంది. ఇందులో 9,585.. వాడుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. అంతేకాదు... వీటిల్లో 3,904 అణ్వస్త్రాలు ఇప్పటికే నిర్ణీత ప్రదేశాల్లో ఏర్పాటు చేశారనీ, 2,100 అణ్వస్త్రాలను ఆపరేషనల్ అలర్ట్‌తో ఉంచారనీ కూడా సిప్రి ఇయర్ బుక్ చెబుతోంది. గత ఏడాదితో పోలిస్తే ఆపరేషనల్ అలర్ట్‌తో ఉన్న అణ్వాయుధాలు ఈ ఏడాది దాదాపు వంద ఎక్కువ కావడం గమనార్హం. ప్రపంచం మొత్తమ్మీద ఉన్న అణ్వాయుధాల్లో 88 శాతం అమెరికా, రష్యాల వద్దే ఉండటం గమనార్హం. అయితే చైనా అణ్వాయుధ సంపత్తి 2023 నాటి 410 నుంచి ఈ ఏడాది జనవరి నాటికి 500కు చేరడం ఆందోళన కలిగించే అంశమని సిప్రి నివేదిక తెలిపింది. చైనా తన అణ్వాయుధాలను ఆధునికీకరించుకుంటోందనీ, రానున్న దశాబ్ద కాలంలో ఉత్పత్తిని కూడా గణనీయంగా పెంచుకునే ప్రయత్నాల్లో ఉందనీ సిప్రి నివేదిక తెలియజేస్తోంది.

"రష్యా, అమెరికాల వద్ద ఉన్నన్ని ఐసీబీఎం(ఖండాంతర క్షిపణు)లను సిద్ధం చేసేందుకు చైనా ప్రయత్నిస్తోంది" అని ఈ నివేదిక రచయితలు తెలిపారు. చైనా తననితాను అమెరికాకు ప్రత్యర్థిగా భావించవచ్చు కానీ... చైనా ఈ మధ్యకాలంలో అణ్వాయుధాలను సిద్ధం చేయడం ఎక్కువ కావడం దక్షిణాసియా ప్రాంత భద్రతకు ఏమంత మంచిది కాదు. ఇంకోలా చెప్పాలంటే భారతదేశానికి కూడా పరోక్ష ముప్పు పొంచి ఉందన్నమాట!

కనబడని కాంతి

ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో, 1945 -1991 మధ్యన అమెరికా, ఆ దేశాన్ని బలపరిచే యూకే, ఫ్రాన్స్‌లు ఒక పక్క.. ఒకప్పటి సోవియట్ రష్యా మరో పక్క అన్నట్టుగా అణ్వాయుధ పోటీ నడిచింది. 1962 నాటి క్యూబన్ మిస్సైల్ ఉదంతం తరువాత ఇరు పక్షాలు కూడా అణ్వస్త్ర నిరోధకతకు అనుకూలంగా కొంత తగ్గాయి. ఆయుధాల నియంత్రణ, మ్యూచువల్లీ అష్యూర్డ్ డిస్ట్రక్షన్ వంటి అంశాల ఆధారంగా ఈ సంయమనం సాధ్యమైంది. 2022లో ఉక్రెయిన్ పై రష్యా దాడి చేసింది మొదలు ప్రపంచం అణ్వస్త్రాల విషయంలో రెండుగా విడిపోయింది. ఒకటేమో అమెరికా నేతృత్వంలోని మిలిటరీ భాగస్వాములుగా మారితే... రెండోదేమో రష్యా- చైనా, జూనియర్ పార్ట్‌నర్‌గా ఉత్తర కొరియా కూటమిగా నిలిచాయి. భారత్, పాకిస్తాన్ , ఇజ్రాయెల్ ఏ కూటమిలోనూ చేరలేదు. కాకపోతే వాటి భౌగోళిక స్థితిని బట్టి ఎవరు ఎటువైపు అన్నది స్పష్టమే. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందని ఒకసారి ఆలోచిస్తే 2022 నాటి నుంచి ప్రపంచం మొత్తమ్మీద శక్తిమంతమైన దేశాల మధ్య వ్యూహాత్మక అంశాల విషయంలో సమాచార వినిమయం పెద్దగా జరగడం లేదని చెప్పాలి. అమెరికా దేశీయంగా ఎన్నో ఆర్థిక, సామాజిక సమస్యలను ఎదుర్కొంటోంది. డోనాల్డ్ ట్రంప్ మరోసారి పగ్గాలు చేపట్టే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది. ఇంకోపక్క ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని కొనసాగించాలనే నిశ్చయాభిప్రాయంతో రష్యా ఉంది. చైనా కూడా తన సరిహద్దుల విషయంలో దుందుడుకుగా వ్యవహరిస్తోంది. నిజంగానే ఇది ప్రపంచం ఎదుర్కొంటున్న ముప్పు అని చెప్పాలి. ఐసీఏఎన్ , సిప్రి నివేదికలు ఈ ముప్పునే సవివరంగా వివరిస్తున్నాయి. కనుచూపు మేరలో పరిస్థితి మెరుగుపడే సూచనలూ లేవని చెబుతూండటం కఠోర సత్యం.



## యూకే ఎన్నికలకు సర్వం సిద్ధం..



ఢిల్లీ : యునైటెడ్ కింగ్‌డమ్ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. మిలియన్ల మంది ఓటర్లు కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి జూలై 4న ఓటు వేయనున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఓటర్లు మరియు పార్లమెంట్‌లోని దిగువ సభ అయిన హౌస్ ఆఫ్ కామన్స్‌కు 650 మంది సభ్యులను ఎన్నుకుంటారు. ఎన్నికల తర్వాత దేశంలోని మొదటి పాస్ట్‌లో మెజారిటీ సీట్లను గెలుచుకున్న పార్టీ కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇంగ్లాండ్, స్కాట్లాండ్, వేల్స్, నార్తర్న్ ఐర్లాండ్ వంటి దేశాలు ఉన్నాయి. బోరిస్ జాన్సన్ తర్వాత వచ్చిన ప్రధానమంత్రి రిషి సునక్ కన్జర్వేటివ్ పార్టీ నుంచి రెండవసారి అధికారంలోకి రావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. హిందువు అయిన సునక్ మొదటి శ్వేతజాతీయేతర ప్రధానమంత్రి కూడా. కన్జర్వేటివ్స్ మరియు లేబర్ పార్టీ బ్రిటిష్ రాజకీయాల్లో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. మాజీ 14 సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. సర్వేషన్ అనే పోలింగ్ సంస్థ ఎగ్జిట్ పోల్ కన్జర్వేటివ్‌లకు భారీ నష్టాన్ని చవిచూసింది. లేబర్ పార్టీ నుంచి కైర్ స్టార్మర్ పార్లమెంటులోని 650 సీట్లలో 484 గెలుచుకుంటారని అంచనా వేస్తున్నారు. ఇది టోనీ బ్లెయిర్ నేతృత్వంలోని 1997 ఎన్నికలలో పార్టీ సాధించిన 418 సీట్ల కంటే చాలా ఎక్కువ. కన్జర్వేటివ్‌లు కేవలం 64 సీట్లు గెలుస్తారని అంచనా వేస్తున్నారు. 1834లో పార్టీ స్థాపించబడినప్పటి నుంచి ఇది అతి తక్కువ స్థానాలు. వలస వ్యతిరేక, యూరోసెప్టిక్ వైఖరికి ప్రసిద్ధి చెందిన రైట్-వింగ్ రిఫార్మ్ పార్టీ ఏడు సీట్లు గెలుస్తుందని అంచనా వేశారు. ఆక్స్‌ఫర్డ్ గ్రాడ్యుయేట్, గోల్డ్‌మన్ సాచ్స్‌లో మాజీ హెడ్జ్ ఫండ్ మేనేజర్, బ్రెగ్జిట్ గందరగోళం తర్వాత బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచినట్లు పీఎం రిషి సునక్ పేర్కొన్నారు. కన్జర్వేటివ్‌లు ప్రజారోగ్యంపై ఎక్కువ ఖర్చు చేస్తామని, రక్షణ వ్యయాన్ని పెంచుతామని హామీ ఇచ్చారు. ఎగవేతలను నివారించడానికి, బలమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించడానికి పన్ను తగ్గింపులకు కూడా పార్టీ హామీ ఇచ్చింది. బ్రిటన్ మౌలిక సదుపాయాలను, ప్రధానంగా రైల్వేలను మెరుగుపరచడానికి మరింత సంపద సృష్టి మరియు పెట్టుబడిని లేబర్ పార్టీ వాగ్దానం చేసింది. ఇంధన భద్రతను పెంచేందుకు ప్రభుత్వ యాజమాన్యంలోని క్లీన్ పవర్ కంపెనీని ఏర్పాటు చేసేందుకు చమురు, గ్యాస్ పై విండ్ ఫాల్ ట్యాక్స్ విధిస్తామని చెప్పింది.

## మోడీ పర్యటన ముందు పాక్‌కి రష్యా బంపర్ ఆఫర్..



ఢిల్లీ : కజకిస్తాన్ వేదికగా ఎస్‌సీఓ సమ్మిట్ జరుగుతోంది. ఈ సమ్మిట్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పుతిన్ పాకిస్తాన్‌కి బంపర్ ఆఫర ఇచ్చారు. అయితే, ఈ ఆఫర్లను పాక్ ఉపయోగించుకుంటుందా..? లేదా..? అనేది ప్రశ్న. ఒక వేళ పాకిస్తాన్, రష్యాతో వాణిజ్యం పెంచుకునే ప్రయత్నం చేస్తే అమెరికాతో పాటు వెస్ట్రన్ దేశాల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. మరోవైపు పాకిస్తాన్ విదేశీ మారక నిల్వలు అడుగంటిపోయాయి. బుధవారం రోజును ఇద్దరు నేతల సమావేశం జరిగింది. పాకిస్తాన్‌కి మరింత ఎక్కువ ఇంధన సరఫరా చేసే అవకాశాలపై పుతిన్ చర్చించారు. పుతిన్ షహబాజ్‌తో మాట్లాడుతూ.. "నేను ముఖ్యంగా రెండు కీలక రంగాలను నొక్కి చెప్పాలనుకుంటున్నాను. ఇంధనం మరియు వ్యవసాయ-పారిశ్రామిక రంగాలలో సహకారం. మేము పాకిస్తాన్‌కు ఇంధన వనరులను సరఫరా చేయడం ప్రారంభించాము మరియు ఈ సరఫరాను మరింత పెంచడానికి మేము సిద్ధంగా ఉన్నాము. మీ అభ్యర్థన మేరకు, పాక్ మార్కెట్‌కు ధాన్యం సరఫరాను పెంచడం ద్వారా పాకిస్థాన్ ఆహార భద్రతకు రష్యా మద్దతు ఇస్తోంది" అని బంపర్ ఆఫర్ ఇచ్చారు. ఒకవేళ పాకిస్తాన్ ఈ ఆఫర్‌ని అంగీకరించినా కూడా రష్యాకు చెల్లించడానికి విదేశీ మారక నిల్వలు ఆ దేశం వద్ద లేవు. ప్రస్తుతం 8.9 బిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నాయి. అదే సమయంలో రణాలు చెల్లింపు కారణంగా పాక్ నిల్వలు వేగంగా తగ్గుతున్నాయి. ఒకవేళ పాక్ ఈ ఆఫర్ అంగీకరించా కూడా తిప్పలు తప్పేలా లేవు. ఆమెరికా ఆగ్రహం పాక్ చవిచూడాల్సి వస్తుంది. గతేడాది జూలై నెలలో ఇలాగే ఇరు దేశాల మధ్య ఒప్పందం జరిగింది. దీని కింద పాకిస్తాన్ రష్యా నుంచి ముడి చమురు పొందింది. భారత్‌కి ఇచ్చినట్లే డిస్కౌంట్‌పై తమకు రష్యా ఇస్తోందని పాక్ ప్రధాని ఆ దేశ ప్రజలకు చెప్పారు. అయితే, మొదటి షిప్‌మెంట్ తర్వాత, పాకిస్తాన్ ఎలాంటి ముడి చమురు అందుకోలేదు. పాకిస్తాన్‌కి రష్యా ఎలాంటి తగ్గింపు ఇవ్వలేదని తేలింది.

## 4జీ, 5జీ సర్వీసులు లేకుంటే కష్టమే.!

### ప్రైవేట్ టెల్కోలతో పోటీపడలేకపోతున్నాం

### కేంద్రానికి బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల యూనియన్ లేఖ




న్యూఢిల్లీ: 4జీ, 5జీ సర్వీసులు లేకపోవడం వల్లే ప్రైవేట్ టెల్కోలతో ప్రభుత్వ రంగ బీఎస్ఎన్ఎల్ పోటీపడ లేకపో తోందంటూ ఆ సంస్థ ఉద్యోగుల యూనియన్ వ్యాఖ్యా నించింది. గతంలో బీఎస్ఎన్ఎల్ నుంచి పోటీ వల్ల ప్రైవేట్ సంస్థలు టారి ఫ్‌లను అడ్డగోలుగా పెంచకుండా కాస్త సంయమనం పా టించేవని, కానీ ప్రస్తుతం పరిస్థితి మారి పోయిందని తెలిపింది. అవి లాభాల్లోనే ఉన్నప్పటికీ తాజాగా రేట్లను పెంచడం సరికాదని పేర్కొంది. కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల యూనియన్ ఈ మేరకు లేఖ రాసింది. మూడు టెల్కోలు - రిలయన్స్ జియో, భారతి ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా - టారిఫ్‌లను 10-27 శాతం మేర పెంచిన నేపథ్యంలో ఇది ప్రాధాన్యం సంతరించుకుంది. యూజరుపై సగటున వచ్చే ఆదాయం (ఏఆర్‌పీ) తక్కువగా ఉండటం వల్లే టారిఫ్‌లను పెంచాల్సి వచ్చిందంటూ ప్రైవేట్ టెల్కోలు తప్పుదారి యూ పట్టిస్తున్నాయని యూనియన్ ఆరోపించింది. 2023-24లో జియో రూ. 20,607 కోట్లు, ఎయిర్‌టె ల్ రూ. 7,467 కోట్ల లాభాలు ఆర్జించాయని, ఈ నే పథ్యంలో సామాన్యులపై భారం పడేలా టారి ఫ్‌లను పెంచడం సరికాదని పేర్కొంది. బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సత్వరం తగు చర్యలు తీసుకోవాలని, సామా న్యుల ప్రయోజనాలను పరిరక్షించాలని కోరింది.

## ఇజ్రాయెల్ సైనిక స్థావరాలపై 200కి పైగా రాకెట్లు ప్రయోగించిన హిజ్బుల్లా

ఢిల్లీ : ఇరాన్-మద్దతుగల హిజ్బుల్లా గ్రూప్, గురువారం ఇజ్రాయెల్ సైనిక స్థావరాలపై 200కి పైగా రాకెట్లు ప్రయోగించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. తమ సీనియర్ కమాండర్‌లలో ఒకరిని చంపినందుకు ప్రతీకార చర్యగా ఈ దాడులు చేసినట్లు హిజ్బుల్లా గ్రూప్ పేర్కొంది. బుధవారం ఇజ్రాయెల్ దళాలు దక్షిణ లెబనాన్‌లోని టైర్ ప్రాంతంలో దాడి చేసి మొహమ్మద్ నమెహ్ నాజర్‌ను చంపాయి. దీనికి ప్రతిస్పందనగా హిజ్బుల్లా, లెబనాన్‌కు సరిహద్దు వెంబడి ఉన్న ఐదు ఇజ్రాయెల్ స్థావరాలపై 200 కంటే ఎక్కువ భారీ వార్‌హెడ్‌లతో కటియుషా రాకెట్‌లు, ఫలక్ రాకెట్‌లను ప్రయోగించింది. ఇరాన్‌కు మద్దతుగా హిజ్బుల్లా, ఇజ్రాయెల్‌పైకి గురువారం నాడు చేసిన దాడి ఇటీవల నెలల్లో అతిపెద్దదని గ్రూప్ సభ్యులు పేర్కొన్నారు. అయితే దీనిపై స్పందించిన ఇజ్రాయెల్, అనేక అనుమానాస్పద రాకెట్లు తమ భూభాగంలోకి ప్రవేశించాయని, వాటిలో చాలా వరకు అడ్డుకున్నామని తెలిపింది. ప్రాణ, ఆస్తి నష్టం గురించిన వివరాలు మాత్రం అం దించ లేదు. అక్టోబరు 7న దక్షిణ ఇజ్రాయెల్‌పై దాడి చేయడంతో గాజాలో యుద్ధం మొదలుకాగా, అప్పటి నుంచి హమా స్‌కు మద్దతుగా ఇరాన్‌కు సన్నిహితంగా ఉండే హిజ్బుల్లా గ్రూప్ ఇజ్రాయెల్‌పై దాడి చేస్తూనే ఉంది.

# పొంచివున్న 'కారింగ్టన్ ఈవెంట్'.. మానవాళికి పెను ముప్పు?



ఈ అనంత విశ్వంలో ఊహకందని ఘటనలు అనేకం జరుగుతుంటాయి. ఇవి మనల్ని ఆలోచింపజేయడమే కాకుండా ఆందోళనకు కూడా గురిచేస్తుంటాయి. ప్రపంచవ్యాప్తంగా ఒక్కసారిగా విమానాలన్నీ రద్దయితే? శాటిలైట్లు పనిచేయడం మాసేసి, ఇంటర్నెట్ ఆగిపోతే? అటు ఫోన్లు మూగబోయి.. ఇటు విద్యుత్ అంతరాయం ఏర్పడితే.. పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించండి. వినడానికే ఆందోళన కలిగించే ఇటువంటి ఘటన 150 ఏళ్ల క్రితం సంభవించింది. దీనిని కారింగ్టన్ ఈవెంట్ అని పిలుస్తారు.

కారింగ్టన్ ఈవెంట్ అంటే..

1859, సెప్టెంబరు 2న కారింగ్టన్ ఈవెంట్‌ను నాటి శాస్త్రవేత్తలు గుర్తించారు. లండన్‌లోని రెడ్ హిల్‌లో ఉంటున్న శాస్త్రవేత్తలు రిచర్డ్ క్రిస్టోఫర్ కారింగ్టన్, అతని సహోద్యోగి రిచర్డ్ హౌడ్గ్‌సన్‌లు సూర్యునిపై ఉన్న చీకటి మచ్చల సమూహం(సన్ స్పాట్)పై అధ్యయనం చేస్తుండగా వారు సూర్యునిపై సంభవించిన భారీ పేలుడును గమనించారు. దీనినే కారింగ్టన్ ఈవెంట్‌గా పేర్కొన్నారు. ఈ పేలుడు ప్రభావం భూమికున్న ధ్రువ ప్రాంతాలలో కనిపించింది. ఇదే తొలి సౌర తుఫానుగా నమోదయ్యింది.

భారీ పేలుళ్ల గుర్తింపు

రిచర్డ్ క్రిస్టోఫర్ కారింగ్టన్ సూర్యునిపై ఐదు నిమిషాల పాటు సంవించిన భారీ పేలుళ్లను గమనించారు. ఈ భారీ సౌర తుఫానును గమనించిన ఏడు రోజుల తర్వాత లండన్‌లోని క్యూ అబ్జర్వేటరీలోని అయస్కాంత సెన్సార్లు భూ అయస్కాంత క్షేత్రంలో గణనీయమైన మార్పును గుర్తించాయి. ఈ పేలుడు జరిగిన రెండు రోజుల తర్వాత భూమికి చెందిన మాగ్నెటోస్పియర్ చుట్టూ కరోనల్ మాస్ ఎజెక్షన్ (సీఎంఈ) విక్షేపం చెందడాన్ని శాస్త్రవేత్తలు గమనించారు.



కుప్పకూలనున్న కమ్యూనికేషన్ వ్యవస్థ?

1859లో సంభవించిన కారింగ్‌టన్ ఈవెంట్ సమయంలో ప్రపంచంలో భారీ విద్యుత్తు వ్యవస్థ, ఉపగ్రహాలు మొదలైనవి లేవు. అందుకే నాడు భారీ విధ్వంసం కనిపించలేదు. అయితే ఇప్పుడు ఈ స్థాయి సౌర తుఫాను సంభవిస్తే, ప్రపంచంలో భారీ విపత్తులు చోటుచేసుకునే అవకాశం ఉంది. ఫలితంగా ప్రపంచంలోని అనేక దేశాల్లో విద్యుత్తు అంతరాయాలు ఏర్పడవచ్చు. భూమి చుట్టూ తిరుగుతున్న వేలాది ఉపగ్రహాలు స్థంభించిపోవచ్చు. కమ్యూనికేషన్ వ్యవస్థ, విద్యుత్ వ్యవస్థ చాలా కాలం పాటు నిలిచిపోయే అవకాశాలున్నాయని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.

రాబోయే రోజుల్లో..

కాగా 2003 అక్టోబరులో సంభవించిన సౌర తుఫాను దక్షిణాఫ్రికాలో కమ్యూనికేషన్ వ్యవస్థలను, విద్యుత్ సౌకర్యాలను అస్తవ్యస్తం చేసింది. దీనికి 'హాలోవీన్ సౌర తుఫాను'అని నామకరణం చేశారు.

రాబోయే రోజుల్లో మరిన్ని సౌర తుఫానులు భూమిని ఢీకొనవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. సౌర తుఫానుల కారణంగా భూ అయస్కాంత క్షేత్రాలలో హెచ్చుతగ్గులు ఏర్పడతాయి. అది బ్లాక్‌అవుట్‌లకు దారితీసి, విద్యుత్ వ్యవస్థలు కూలిపోయే ప్రమాదం ఉంటుంది. అలాగే స్పేస్‌క్రాఫ్టులు అధిక రేడియేషన్ ముప్పును ఎదుర్కొంటాయి.

భూమికి పొంచివున్న ప్రమాదం?

రెండు దశాబ్దాల తర్వాత 2024 మే 10న అత్యంత శక్తివంతమైన సౌర తుఫాను భూమిని తాకింది. ఈ సౌర తుఫానును తొలుత తీవ్రమైంది కాదని భావించారు. కానీ, తర్వాత అత్యంత శక్తివంతమైందిగా అంచనా వేశారు. సూర్యుడి సన్‌స్పాట్ ఏఆర్ 3663 వద్ద అత్యంత శక్తివంతమైన రెండు విస్ఫోటనాలు సంభవించినట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు. వీటి వల్ల భూమికి ప్రమాదం పొంచి ఉందని హెచ్చరికలు చేశారు.

# ఉసురు తీస్తున్న పోటీ పరీక్షలు

- ఆత్మహత్యలకు కేరాఫ్గా మారుతున్న భారత్
- ఒత్తిడి,, ఆందోళనతో సూసైడ్లు
- విద్యార్థులను కుంగదీస్తున్న మానసిక అనారోగ్యం
- అగ్నికి ఆజ్యం పోస్తున్న కోచింగ్ కేంద్రాలు




విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకే జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలు నిర్వహిస్తారు. కానీ దురదృష్టవశాత్తూ ఈ పరీక్షలు యువతలో ఒత్తిడికి, ఆందోళనకు, మానసిక ఆరోగ్య సంబంధమైన సమస్యలకు దారితీస్తున్నాయి. నీట్ వివాదానికి సంబంధించి ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. వైద్య శాస్త్రాన్ని అభ్యసించాలని కలలు కంటున్న లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ఇప్పుడు అగమ్యగోచరంగా తయారైంది. ఇది చాలదన్నట్టు ఉమ్మడి యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష (సీయూఈటీ) ఫలితాలను ప్రకటించడంలో జరుగుతున్న జాప్యం ఆందోళనను మరింత పెంచుతోంది.

న్యూఢిల్లీ : చాలా మంది విద్యార్థులు 14-15 సంవత్సరాల వయసులోనే వేర్వేరు పరీక్షలకు సన్నద్ధమవుతుంటారు. ఎందుకంటే వీటిలో పోటీ చాలా అధికంగా ఉంటుంది. విజేతగా నిలవాలంటే రాత్రింబవళ్లూ కష్టపడాల్సిందే. పేరొందిన సాంకేతిక, వైద్య కళాశాలలు, యూనివర్సిటీలలో సీటు సంపాదించుకోవాలంటూ కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలపై ఒత్తిడి తెస్తుంటారు. పరీక్షలో విఫలమైతే తల్లిదండ్రుల ఆశలు అడియాసలవుతాయేమోనని యువ విద్యార్థులు భయపడుతుంటారు. దీంతో వారంతా పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు చేసి కోచింగ్ కేంద్రాలలో చేరతారు. ఈ కేంద్రాలు కోచింగ్ ఇవ్వడంతో పాటు దురదృష్టవశాత్తూ విద్యార్థులపై ఒత్తిడి కూడా పెంచుతుంటాయి. గంటల తరబడి స్టడీ అవర్స్ నిర్వహిస్తాయి. చివరికి కోచింగ్ కేంద్రాలు నిర్వహించే ఇంటర్నల్ పరీక్షల్లో కూడా మంచి మార్కులు, ర్యాంకులు పొందేందుకు విద్యార్థులు తాపత్రయపడతారు. కోచింగ్ కేంద్రం పెట్టే పరీక్షల్లో టాప్ ర్యాంకర్లుగా నిలిస్తే ప్రతిష్ఠాత్మక కాలేజీలో సీటు గ్యారంటీ అనే ధీమా వారిలో కలుగుతుంది.



ఆత్మహత్యల్లో మనమే నెంబర్ వన్

ప్రపంచంలో జరుగుతున్న ఆత్మహత్యలకు మన దేశమే రాజధానిగా మారుతోంది. ఏటా 2.6 లక్షల ఆత్మహత్యల కేసులు నమోదవుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ వద్ద ఉన్న సమాచారం ప్రకారం మన దేశంలో ఆత్మహత్యల సగటు రేటు లక్ష జనాభాకు 10.9గా ఉంది. విషాదకరమైన విషయమేమంటే మన దేశంలోనే యువత అత్యధికంగా బలవన్మరణాలకు పాల్పడుతోంది. 2020లో ప్రతి 42 నిమిషాలకు ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని జాతీయ నేర రికార్డుల బ్యూరో (ఎన్సీఆర్బీ) తెలిపింది. అంటే రోజుకు 34 మంది విద్యార్థులు ప్రాణాలు తీసుకున్నారన్న మాట. ఆ సంవత్సరంలోనే 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న 11,396 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. 2021లో 13 వేల మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. అంటే రోజుకు 35 మందికి పైగా చనిపోయారన్న మాట 2020లో నమోదైన 12,526 కేసులతో పోలిస్తే ఇది 4.5 శాతం ఎక్కువ. పరీక్షల్లో ఫెయిలైన కారణంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగానే ఉంది.

ఆందోళనకరంగా విద్యార్థుల ఆత్మహత్యల రేటు



విద్యార్థుల్లో ఆత్మహత్యల రేటు ఆందోళన కలిగించే స్థాయికి చేరింది. ఎన్సీఆర్బీ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం 2022లో 13 వేల మందికి పైగా విద్యార్థులు బలవన్మ రణానికి పాల్పడ్డారు. ఆ సంవత్సరం నమోదైన మొత్తం ఆత్మహత్యలో విద్యార్థులవే 7.6శాతం ఉండడం గమనార్హం. సెకండరీ స్థాయి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులే (మొత్తం ఆత్మహత్యల్లో 23.9శాతం) ఎక్కువగా ప్రాణాలు తీసుకుం టున్నారని ఈ నివేదిక తెలిపింది. తెలంగాణలో ఈ ఏడాది ఇంటర్ పరీక్షా ఫలితాలు వెలువడిన వెంటనే ఏడుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. 2019లో కూడా ఇంటర్ ఫలితాలు ప్రకటించిన తర్వాత 22 మంది విద్యార్థులు ప్రాణాలు తీసుకున్నారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ అందించిన సమాచారం ప్రకారం 2014 -21 మధ్యకాలంలో ఐఐటీలు, ఎన్ఐటీలు, కేంద్ర యూనివర్సిటీలు, ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలకు చెందిన 122 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ముఖ్యంగా కోటాలో చదువుతున్న విద్యార్థుల్లో ఆత్మహత్యలు పెరగడం ప్రభుత్వాన్ని, విద్యార్థులను, తల్లిదండ్రులను కలవరపెడుతోంది.

మానసిక వైద్యుల కొరత

విద్యార్థులు నిరాశానిస్పృహలకు లోనుకాకుండా చూసేందుకు తగు చర్యలు తప్పనిసరి అని గుర్తించాలి. విద్యార్థులు తరగతి గదిలో ర్యాంకుల వారీగా కాకుండా అక్షర క్రమంలో కూర్చునేలా చేయడం వీటిలో ముఖ్యమైనది. దీనివల్ల యువతలో అనారోగ్యకరమైన పోటీ, ఒత్తిడి తగ్గుతాయి. విద్యార్థుల్లో తలెత్తుతున్న మానసిక ఆరోగ్య సంక్షోభం కూడా ఆందోళన కలిగించే అంశమే. దీనిని ఎదుర్కోవడం సవాలుగా మారుతోంది. మానసిక అనారోగ్యానికి చికిత్స చేసే సైక్రియాట్రిస్టులు, సైకాలజిస్టులు, సామాజిక కార్యకర్తల సంఖ్య చాలా తక్కువగా ఉంది. ప్రతి లక్ష మంది జనాభాకు 0.3 మంది సైక్రియాట్రిస్టులు, 0.07 మంది సైకాలజిస్టులు, 0.07 మంది సామాజిక కార్యకర్తలు మాత్రమే అందుబాటులో ఉన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రతి లక్ష మందికి 6.6 మంది సైక్రియాట్రిస్టులు సేవలు అందిస్తున్నారు.




ఏం చేయాలంటే%౫

%విద్యార్థుల ప్రవర్తనలో వస్తున్న మార్పులను తల్లి దండ్రులు, ఉపా ధ్యాయులు నిరంతరం గమనిస్తూ వారితో చర్చించి సమస్యలు తెలుసుకుంటే ఆత్మహత్యలను చాలా వరకూ నివారిం చవచ్చు. పిల్లలు కేవలం విద్యకే పరిమితం కాకుండా పాటలు పాడడం, నృత్యం చేయడం, పెయింటింగ్స్ వేయడం, రాయడం, చదవడం, వంట చేయడం వంటి ఇతర పనులు కూడా నేర్చుకునేలా ప్రోత్సహించాల్సి ఉంది. దీనివల్ల వారిలో ఒత్తిడిని తగ్గించవచ్చు. పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయడానికి ఓ యంత్రాంగాన్ని రూపొందించాలి. ముఖ్యంగా తాము ఒంటరివారం కామని, బంధువులు, స్నేహితులు ఎల్లవేళలా తమకు అండగా ఉంటారని, ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కావని విద్యార్థులకు అర్థంగావించాలి.

ఒత్తిడి పెంచుతున్న కోచింగ్ కేంద్రాలు

గత సంవత్సరం కోటాలో లోక్నీతి-సీఎస్డీఎస్ నిర్వహించిన ఓ సర్వే ప్రకారం 85శాతానికి పైగా విద్యార్థులు ప్రతిరోజూ ఆరు నుంచి ఏడు గంటల పాటు కోచింగ్ కేంద్రాలలోనే గడుపుతున్నారు. కొందరు ఎనిమిది గంటల వరకూ అక్కడే ఉండి కోచింగ్ తీసుకుంటున్నారు. ఈ ఒత్తిడిని తగ్గించుకునేందుకు వారానికి కనీసం ఒక రోజైనా విశ్రాంతి కావాలని 80శాతం మంది కోరుకుంటున్నారు. కొందరు విద్యార్థులైతే కోటాలో ప్రవేశించగానే ఒంటరితనాన్ని ఫీలవుతారు. వారిలో అలసట, కోపం, విచారం, నిరాశ వంటి లక్షణాలన్నీ కతంగా వారిలగలిపి కన్పిస్తాయి. చాలా మంది విద్యార్థులు రాత్రి బాగా పొద్దుపోయారు. క నిద్రపోతాఫలిని సరైన విశ్రాంతి లభించక మానసిక ఒత్తిడికి గురవుతారు. కోచింగ్ కేంద్రాలు ధనార్జనే ధ్యేయంగా, ఇతర సెంటర్లతో పోటీ పడి అధిక ర్యాంకులు సంపాదించాలన్న కీర్తికండూతితో వ్యవహరించడం పరిస్థితిని మరింత జటిలం చేస్తోంది.

## మైనర్ బాలికపై లైంగిక వేధింపులు..!
# మాజీ ఎమ్మెల్యేపై పోక్సో కేసు



కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత సుధాకర్‌పై పోక్సో కేసు నమోదు చేశారు పోలీసులు.. ఓ మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌పై ఆరోపణలు వచ్చాయి.. దీంతో ఇంటిలో ఉన్న మాజీ ఎమ్మెల్యేని అదుపులోకి తీసుకున్న పోలీసులు రహస్య ప్రాంతానికి తరలించినట్టుగా తెలుస్తోంది.. అయితే, మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్టు ఎన్నికల సమయంలోనే సుధాకర్‌పై ఆరోపణలు వచ్చాయి.. బాలికపై లైంగిక వేధింపులకు సంబంధించిన వీడియో కూడా సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తూ వైరల్ గా మారిపోయింది.. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు పోలీసులు.. ఇదే సమయంలో ఆయనపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ వ్యవహారం.. ఇప్పుడు కోడుమూరుతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో సంచలనంగా మారింది.

## డౌట్ అక్కర్లేదు నేనే అధ్యక్ష అభ్యర్థిని : బైడెన్



'అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రాటిక్ పార్టీ తరపున పోటీ చేసేది నేనే అందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు' అని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తేల్చి చెప్పారు. పోటీ నుంచి వైదొలగాలని తనపై ఎలాంటి ఒత్తిడి లేదని స్పష్టం చేశారు. గతవారం రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్‌తో జరిగిన డిబేట్లో బైడెన్ తడబడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన గెలుపుపై స్వపక్షంలో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఆయన్ని తప్పించాలని కొన్నివర్గాల నుంచి డిమాండ్లు వినిపిస్తుండగా తాజాగా బైడెన్ వాటిపై స్పందించారు. "అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి డెమోక్రాటిక్ పార్టీ నామినీని నేనే. నన్నెవరూ తప్పుకోమనడం లేదు. నేనే పోటీ నుంచి వైదొలగడం లేదు. తుదివరకు పోరాడతా. మనమే గెలవబోతున్నాం. జీవితంలో నేను చాలాసార్లు కింద పడ్డాను. పైకి లేచి పోరాడాను. ఎన్నిసార్లు పడిపోయావన్నది కాదు.. ఎంత వేగంగా కోలుకున్నావనేదే ముఖ్యమని మా నాన్న చెబుతుండేవారు. అమెరికా సైతం వెనకబడిన ప్రతిసారీ బలంగా పుంజుకొని తానేంటో నిరూపించుకుంది. నేనూ అదే చేయబోతున్నాను. దానికి మీ మద్దతు కావాలి" అని మద్దతుదారులకు రాసిన లేఖలో బైడెన్ పేర్కొన్నారు.

## అమ్రపాలి మార్క్ డ్యూటీ - సడన్ ఎంట్రీ..!!





జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలి నగరంలో ఆకస్మిక తనిఖీలు చేసారు. జీహెచ్ఎంసీ కమిషనర్ గా అమ్రపాలీని సీఎం రేవంత్ ఏరి కోరి ఎంపిక చేసారు. క్షేత్రస్థాయిలో పర్యటించాలని ప్రభుత్వ శాఖల కార్యదర్శులు, సీనియర్ ఐఏఎస్ అధికారుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీంతో, అమ్రపాలీ అధికారులతో కలిసి నారాయణగూడలో గల్లీల్లో పర్యటించి వివిధ పనులను పరిశీలించారు. కీలక ఆదేశాలు ఇచ్చారు. నగరంలోని పలు ప్రాంతాల్లో శానిటేషన్ పై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. కూకట్ పల్లి, జేఎన్టీయు, మూసపేట్, భరత్ నగర్ లో రైతు బజార్ ప్రాంతాల్లో కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. వీధుల్లో పరిశుభ్రమైన వాతావరం ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. చెత్తను తొలగించాలని తెలిపారు. గార్బేజ్ వల్నరేబుల్ పాయింట్ తొలగింపు పై ప్రత్యేకంగా ఫోకస్ చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానికులను అందుతున్న సేవలపై ఆరా తీసారు. విద్యార్థులతో ఆమె సరదాగా కాసేపు ముచ్చటించారు. మర్కెట్ కాంప్లెక్స్‌లో గదుల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలని జేసీని ఆదేశించారు. శంకర్‌మఠ వద్ద రాంకీ ఆర్ఎఫ్‌సీ వెహికల్ డ్రైవర్‌తోనూ మాట్లాడారు. చెత్త తరలింపు వివరాలను అడిగి అమ్రపాలి తెలుసుకున్నారు. మరో స్కూల్ విద్యార్థినికి పరిశుభ్రతపై కమిషనర్ అవగహన కల్పించారు. ఆమ్రపాలి ఆకస్మిక తనిఖీలకు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వర్షాకాలం కావటంతో గతంలో చోటు చేసుకున్న ఘటలను పరిగణలోకి తీసుకొని అవసరమైన మందుస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ..!



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 7 నెలలు అవుతోంది. అయితే పేదలకు ఇచ్చిన కొన్ని హామీలను నెరవేర్చినప్పటికీ కొన్నింటిని నెరవేర్చకపోవడం గమనార్హం. సీఎం గా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత ఈ మధ్య కాలంలో ఎక్కువగా ఢిల్లీ పర్యటన చేపడుతున్నారు. ఇటీవలే పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. తాజాగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తో భేటీ అయ్యారు. పలు కీలక అంశాలపై చర్చించేందుకు గత రెండు రోజులుగా ఢిల్లీలో పర్యటిస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. గురువారం సాయంత్రం భారత ప్రధాని నరేంద్ర మోడీతో సీఎం రేవంత్ భేటీ కానున్నారు. ఇందులో భాగంగా ఉదయం కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. తెలంగాణకు సంబంధించిన పలు కీలక అంశాలపై సీఎం కేంద్ర మంత్రితో చర్చించనున్నారు. ఈ భేటీలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉన్నారు. ఈ సమావేశం అనంతరం పలువురు కేంద్ర మంత్రులతో కూడా సీఎం రేవంత్ భేటీ అయ్యే అవకాశం ఉంది.

## పార్లమెంట్ లో అల్లూరి విగ్రహంపై కేంద్రానికి సీతక్క విజ్ఞప్తి..



అల్లూరి విగ్రహ ఏర్పాటు కోసం కేంద్రం మీద ఒత్తిడి తెచ్చేలా తెలుగు రాష్ట్రాల ఎంపీలు కృషి చేయాలని మంత్రి సీతక్క తెలిపారు. ట్యాంక్ బండ్ మీద జరుగుతున్న అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల్లో సీతక్క పాల్గొన్నారు. అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జోహార్ అల్లూరి సీతారామరాజు జోహార్లు అంటూ సీతక్క నివాళులు అర్పించారు. కొనసాగిస్తాం అల్లూరి ఆశయాలను అంటూ నినదించారు. దేశాన్ని పట్టిపీడించిన బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరుడు అల్లూరి అన్నారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ప్రజలందరినీ ఏకం చేసిన చేసిన మహనీయుడు అల్లూరి అని తెలిపారు. అలాంటి వీరుడి 127 జయంతి వేడుకలను నిర్వహించిన క్షత్రియ సేవా సమితి సభ్యులకు అభినందలు తెలిపారు. అల్లూరి అంటేనే ఒక పోరాటం, ఒక వెలుగు, ఒక స్ఫూర్తి అన్నారు. అడవి బిడ్డల హక్కుల కోసం పోరాటం చేసి కన్నుమూసిన అమరజీవి అల్లూరి ఆశయాలు అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. ఆయన ఆశయాలను భవిష్యత్ తరాలు కొనసాగించాలన్నారు. పార్లమెంట్ లో మన్యం వీరుడు అల్లూరి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అల్లూరి విగ్రహ ఏర్పాటు కోసం కేంద్రం మీద ఒత్తిడి తెచ్చేలా తెలుగు రాష్ట్రాల ఎంపీలు కృషి చేయాలని కోరారు.

# బిల్లింగ్ అంటూ వచ్చి కరెంటును చెబట్టి..
# ఇదీ ముంబైలో అదానీ కహానీ



హైదరాబాద్,: 'ఇసుంట రమ్మంటే ఇల్లంతా నాదే' అన్నట్టుంటది అదానీ తీరు. ముంబైలో విద్యుత్తు బిల్లుల వసూళ్ల కాంట్రాక్ట్ సంపాదించిన అదానీ గ్రూప్ ఇప్పుడు విద్యుత్తుపై గుత్తాధిపత్యం సాధించింది. ఇకపై తెలంగాణలోనూ ఇవే పరిస్థితులు ఉంటాయన్నది విమర్శకుల మాట. హైదరాబాద్‌లోని పాతబస్తీలో విద్యుత్తు బిల్లుల వసూలు బాధ్యతను అదానీ గ్రూప్ కంపెనీకి అప్పగించినట్టు ఇటీవల ఢిల్లీలో జరిగిన మీడియా చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. విద్యుత్తు వ్యవస్థ ప్రైవేటీకరణకు దీనిని తొలి అడుగుగా అభివర్ణిస్తున్నారు.

### అసలు ముంబైలో ఏమైంది

అదానీ పవర్ పేరిట అప్పటికే దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో విద్యుదుత్పత్తి కేంద్రాలు స్థాపించిన అదానీ గ్రూప్ సెప్టెంబర్ 18, 2008లో అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై లిమిటెడ్‌ను ప్రారంభించింది. ముంబై మహానగరంలోని దాదాపు 30 వేల జనాభా ఉన్న ప్రాంతానికి విద్యుత్తు బిల్లుల వసూళ్లకు సంబంధించిన కాంట్రాక్ట్‌ను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించింది. అలా పదేండ్లలో ముంబైలోని 400 చదరపు కిలోమీటర్ల పరిధిలో అంధేరీ, వంద్రే, మీరా భైందర్, బోరివాలీ, మలాద్, పోవాయి, చెంబూరు వంటి ఏడు పెద్ద డివిజన్లలో దాదాపు 31 లక్షల మందికి విద్యుత్తు సరఫరా, చార్జీల వసూలు, మరమ్మతులు.. ఇలా ప్రతీ కాంట్రాక్ట్‌ను అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై లిమిటెడ్ దక్కించుకొన్నది. దీనికోసం 2018లో అప్పటి బీజేపీ ప్రభుత్వం సహకారంతో మహారాష్ట్ర ఈస్టర్న్ గ్రిడ్ పవర్ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్ (ఎంఈజీపీటీసీఎల్), మహారాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్(ఎంఈఆర్సీ)తో పలు ఒప్పందాలను కుదుర్చుకొన్నది. అలా ఈ ఏడు ప్రాంతాలపై విద్యుత్తు గుత్తాధిపత్యం ఆ కంపెనీ సొంతమైంది.

### చార్జీల బాదుడు షురూ..

31 లక్షల జనాభా ఉన్న ప్రాంతంపై గుత్తాధిపత్యం సాధించిన అనంతరం సామాన్యులపై అదానీ కంపెనీ బాదుడు మొదలుపెట్టింది. ఫ్యూయెల్ అడ్జస్ట్‌మెంట్ చార్జీల పేరిట గడిచిన ఆరేండ్లలో ఎనిమిదిసార్లు విద్యుత్తు చార్జీలు పెంచింది. తాజాగా గత మేలో ఒక్కో యూనిట్‌పై రూ. 1.70 వడ్డించింది. బిల్లుల చెల్లింపుల్లో ఏమాత్రం ఆలస్యం జరిగినా కనెక్షన్‌ను కట్ చేయడం, పునరుద్ధరణ సర్వీసు చార్జీల పేరిట వసూళ్లకు తెగబడడం నిత్యకృత్యంగా మారింది. అంతేకాదు, గాలివానలు, కోతుల కారణంగా విద్యుత్తు తీగలు తెగిపడినా, మరే ఇతర కారణంతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడినా దానికీ సేవా రుసుములను వసూలు చేస్తున్నది. దీన్ని నిరసిస్తూ వినియోగదారులు ఇటీవల ఎంఈఆర్సీని ఆశ్రయించగా, సదరు కమిషన్ అదానీ కంపెనీకి నోటీసులు జారీ చేసింది. అయినప్పటికీ, వాటికి స్పందించకుండా చార్జీల పరంపరను కొనసాగిస్తున్నది. ఒక్కో సమయంలో కరెంటుకు ఒక్కో టారిఫ్‌ను వసూలు చేయడం, ఎవరు ఎంత కరెంటు కాలుస్తున్నారన్న విషయాన్ని తెలుసుకోవడానికి 10.8 లక్షల ఇండ్లల్లో స్మార్ట్‌మీటర్లను ఇన్‌స్టాల్ చేయడానికి ప్రయత్నించడం వంటివాటిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### తర్వాత హైదరాబాద్‌లోనే

నిబంధనలకు విరుద్ధంగా ముంబైవాసుల ముక్కుపిండి అదనపు చార్జీలు వసూలు చేస్తున్న అదానీ కంపెనీకి పాతబస్తీ ప్రాంతానికి సంబంధించి బిల్లింగ్ వ్యవస్థను అప్పగించడం సామాన్యుల నడ్డివిరగ్గొట్టడమేనని విద్యుత్తు రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తొలుత బిల్లింగ్ కోసమంటూ ముంబైలో ప్రవేశించిన అదానీ కంపెనీ.. ఆ తర్వాత చార్జీల వాత పెడుతూ కరెంటుపై పెత్తనాన్ని సాగించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. రేప్పొద్దున ఇదే పరిస్థితి హైదరాబాద్‌లోనూ రావొచ్చని హెచ్చరిస్తున్నారు. విద్యుత్తు బిల్లుల వసూలు బాధ్యతను అదానీ గ్రూప్ కంపెనీకి అప్పగించాలన్న నిర్ణయాన్ని రేవంత్ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# పోలవరం దారెటు



ఆంధ్రప్రదేశ్‌కు ప్రతిష్టాత్మకంగా చెప్పబడుతున్న పోలవరం ప్రాజెక్టుపై టిడిపి కూటమి ప్రభుత్వం వెలువరించిన శ్వేతపత్రంలో నిర్వాసితుల పరిహారం, పునరావాసానికి ప్రాధాన్యమివ్వకపోవడం ఆందోళనకర విషయం. రాష్ట్రానికి జీవనాడిగా అభివర్ణిస్తున్న ప్రాజెక్టు కోసం తమ సర్వస్వాన్ని త్యాగం చేసిన లక్షల మంది నిర్వాసితుల గురించి సర్కారు పొడిపొడి మాటలతో దాటవేయడం అమానవీయం. జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం నిర్వాసితుల పునరావాసంపై పదేళ్లుగా దోబూచులాడుతున్న, నిధులివ్వకుండా తాత్సారం చేసిన, ప్రాజెక్టు నిర్మాణంలో చోటు చేసుకున్న అవకతవకల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒక్కటంటే ఒక్క మాట శ్వేతపత్రంలో ఉదహరించకపోవడం సరికాదు. ఒక వైపు తప్పులు చేసిన మోడీ ప్రభుత్వాన్ని కాపాడుతూ మరోవైపు గత వైసిపి ప్రభుత్వ ప్రమాదకర ధోరణులను ఎత్తిచూపి, అంతకుముందు తన హయాంలో అద్భుతాలు చేశామని పేర్కొన్నారు. ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉండి, తనపై కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆధారపడ్డ స్థితిలో కూడా కేంద్రం నుంచి నిధులు సాధిస్తామనికానీ, గట్టిగా నిధులు అడుగుతామనికానీ శ్వేతపత్రంలో కనీసమాత్రమైనా ముఖ్యమంత్రి చెప్పలేదు. టిడిపి, వైసిపి రెండు ప్రభుత్వాలూ పోలవరం అంటే డ్యామ్ నిర్మాణం, ఇతర సివిల్ పనులుగా చూశాయే తప్ప ప్రాజెక్టు కోసం ఊళ్లూ, ఇళ్లు, భూములు త్యజించిన నిర్వాసితుల గోడు పట్టించుకోలేదు. రిజర్వాయర్ వలన లక్షా ఆరు వేల కుటుంబాలు మునుగుతాయని ఎప్పుడో ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన 2005లో అంచనా వేశారు. రెండు దశాబ్దాల అనంతరం సామాజిక ఆర్థిక సర్వే పేరిట ముంపు కుటుంబాలను 96 వేలకు కుదించినట్లు శ్వేతపత్రంలో వెల్లడించారు. ఎగువ కాఫర్ డ్యాం కట్టాక కొద్దిపాటి వరదలొస్తే చాలు కాంటూరు సర్వేల కంటే అదనపు ప్రాంతాలు మునుగుతున్నాయి. ఇంకోవైపు ఈ ఇరవై ఏళ్ల కాలంలో జనాభా పెరిగింది. 18 ఏళ్లు నిండిన వారూ పెరిగారు. జనాభా, కుటుంబాలు పెరుగుతుండగా, నిర్వాసితులయ్యే కుటుంబాలను తగ్గించడం వెనకున్న మర్మం ఏమిటో అర్థం కాదు. ఎక్కడేకాని ప్రాజెక్టులు గాలిలో కట్టరు. అభివృద్ధిలో భాగంగా ప్రాజెక్టులు నిర్మించేటప్పుడు వాటి వలన నిర్వాసితులయ్యే వారందరికీ పూర్తి స్థాయిలో పునరావాసం కల్పించాకనే నిర్మాణం ప్రారంభించాలన్నది సహజ న్యాయసూత్రం. అంతర్జాతీయ చట్టాలూ అదే చెబుతున్నాయి. దశల పేరిట నిర్వాసితులకు పునరావాసం కల్పిస్తామనడం త్యాగధనుల పట్ల ప్రభుత్వాల అమానవీయతను సూచిస్తుంది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం, అనాలోచితం, అవకతవకల వలన పోలవరం స్తంభించినందున తొలి దశకు నాలుగేళ్లు పడుతుందని శ్వేతపత్రంలో టిడిపి సర్కారు తెలిపింది. తొలి దశ నిర్వాసితుల పునరావాసం రెండేళ్లలో పూర్తవుతుందని, రెండవ దశ పునరావాసం ఆపై దశలవారీగా కొనసాగుతుందని వెల్లడించింది. ఇన్నేళ్లయినా పునరావాసం కోసం పోరాడుతున్న గిరిజన, పేద నిర్వాసితులకు దరిదాపుల్లో పునరావాసం దక్కదని ప్రభుత్వ శ్వేతపత్రంతో అర్థమైపోయింది. తొలి, మలి దశల్లో పునరావాసానికి ఇంకా రూ.25 వేల కోట్లు కావాలంటోంది ప్రభుత్వం. మొదటి ప్రాధాన్యతలో ఆ నిధులు కేంద్రం నుంచి రాబట్టే విషయంలో మాత్రం నాలిక మడత పెడుతోంది. డిజైన్ల దగ్గర నుంచి అంచనాల వరకు, కాఫర్ డ్యాము నుంచి డయాఫ్రంవాల్, గైడ్‌బండ్, రివర్స్‌టెండర్ల వరకు అన్నీ కేంద్ర సంస్థల కనుసన్నల్లోనే జరిగాయి. కాబట్టి టిడిపి, వైసిపి, ఏ ప్రభుత్వం తప్పు చేసినా కేంద్ర అండదండలు పుష్కలంగా ఉందన్నది స్పష్టం. జాతీయ ప్రాజెక్టు బాధ్యత కేంద్రానిదే అయినందున పోలవరంలో తప్పిదాలకు బాధ్యత నుంచి కేంద్ర ప్రభుత్వం, దాని అధీనంలో కేంద్ర సంస్థలు తప్పించుకోజాలవు. అవకతవకలకు బాధ్యులైన వారిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి. దశలతో నిమిత్తం లేకుండా ఒకేసారి నిర్వాసితులందరికీ పూర్తిస్థాయిలో పునరావాసం కల్పించాలి. ముంపుపై శాస్త్రీయ సర్వే చేసి నిర్ధారించాలి. ఆగస్టులో గోదావరికి వరదల ముప్పు ఉన్నందున ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలి. అందుకు యంత్రాంగాన్ని సన్నద్ధం చేయాలి.

# ప్రస్తుత ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోవడం ఎలా




ఆంధ్రప్రదేశ్‌లో నవశకం ప్రారంభమైందని మనమంతా సంబరాలు చేసుకుంటున్నాం. అయితే ఇప్పటికే ప్రభుత్వం సుమారు 12 లక్షల కోట్ల రూపాయల అప్పుల ఊబిలో ఉంది. దీనికితోడు ఎన్నికల ముందు గత ప్రభుత్వం సంక్షేమం పేరిట అమలు చేసిన పథకాలు, వాటికి అదనంగా చంద్రబాబు నాయుడు ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలంటే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మరింత భారీ స్థాయిలో అప్పులు చేయాలి. దీనివల్ల రాబోయే ఐదేళ్లలో ఋణాల భారం తగ్గకపోగా, మరింత పెరిగి 20 లక్షల కోట్లు దాటవచ్చు. ఇంత భారీ ఋణాల భారాన్ని మోసే ప్రభుత్వం ప్రజలు, పరిశ్రమలు, వ్యాపారవేత్తలపై పన్నులు పెంచక తప్పని పరిస్థితి ఏర్పడితే పారిశ్రామికంగా రాష్ట్రం పురోగమించే అవకాశాలు ఉండవు. ప్రస్తుత ఆర్థిక దుస్థితిని అధిగమించాలంటే ఆదాయాలు పెంచే మార్గాలను అన్వేషించడంతో పాటు నిధుల దుర్వినియోగాన్ని అరికట్టాలి. వీలైన మేరకు వివిధ స్థాయిల్లో పొదుపు పాటించడం అవసరం. ఇది ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, ఉన్నతాధికారుల నుంచి ప్రారంభం కావాలి. గత ప్రభుత్వ నేతలు, అధికారులు జరిపిన ఘోర అవినీతి, అక్రమాలను తేటతెల్లం చేస్తూ, ఆ పాలన నుంచి తమ కొత్త ప్రభుత్వానికి అందిన కష్టనష్టాలను శాఖల వారీగా వివరిస్తూ శ్వేతప్రతాలను వెంటనే విడుదల చేయాలి. దాంతో కొత్త పాలకుల కష్టసుఖాలు, ఇబ్బందులు ప్రజలకు తెలిసి వారు తమ ఆశలు, అంచనాలను స్వచ్ఛందంగా నియంత్రించుకోగలుగుతారు. పొదుపు విషయంలో కొన్ని సూచనలు- 1) అధికారులు, మంత్రులు, శాసనసభ్యులు స్వచ్ఛందంగా తమ సౌకర్యాలను తగ్గించుకోవాలి. మంత్రులు కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను వీలైనంత తగ్గించుకోవాలి. 2) రాష్ట్రం, జిల్లా, రెవిన్యూ డివిజన్ స్థాయిలో ప్రభుత్వ వాహనాలలో 80-90 శాతం వాహనాలను వెహికల్ పూల్‌లో ఉంచాలి. కేంద్రీకృత వాహన వ్యవస్థను జాయింట్ కలెక్టర్ స్థాయి, డివిజన్ స్థాయిలో ఆర్డీవో వంటి అధికారుల నేతృత్వంలోకి తేవాలి. సొంత పనులకు వాహనాలు వాడకుండా చర్యలు తీసుకోవాలి. కొత్త వాహనాలు కొనుగోలు చేయకుండా మంచి నిబంధనలతో ప్రైవేటు వాహనాల వినియోగం వైపు మొగ్గు చూపాలి. 3) ప్రభుత్వం ఉపాధిని ఏర్పాటుచేసే వ్యవస్థ మాత్రమేనని, ఉద్యోగాలు ఇచ్చే యజమాని కాదని ప్రజలకు వివరించి, ఒప్పించాలి. పారిశ్రామికీకరణ, వ్యాపారాభివృద్ధి ద్వారా నిరుద్యోగులకు ఉపాధిని పెంచడానికి అత్యధిక ప్రాధాన్యతనివ్వాలి. 4) అవినీతి నిరోధక శాఖ, రెవెన్యూ, పోలీసు యంత్రాంగాలను బలోపేతం చేసి, ఇప్పటివరకు అవినీతి నేతలు, అధికారులు, భూకబ్జాదారులు, పన్ను ఎగవేతదారులు దిగమింగిన ప్రజాధనాన్ని, దాచిన ఆస్తులను త్వరగా స్వాధీనం చేసుకునేందుకు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి. 5) ప్రభుత్వ సలహాదారులకు అవసరానికి మించి చెల్లించిన వేతనాలు, న్యాయవాదులకు, న్యాయ సలహాదారులకు, కంట్రాక్టర్లకు పరిధి దాటి చెల్లించిన అదనపు మొత్తాలను చట్ట పరిధి అతిక్రమించకుండా రాబట్టే అవకాశాలను పరిశీలించాలి. 6) 75 శాతానికి మించి పనులు పూర్తయిన అన్ని భవనాలను యుద్ధ ప్రాతిపదికన వేగంగా పూర్తి చేసి వినియోగంలోకి తేగలిగితే, ఇప్పటివరకు అద్దె భవనాలకు చెల్లిస్తున్న కోట్లాది రూపాయలు ఆదా అవుతాయి. ప్రస్తుత నిర్మాణాలన్నీ పూర్తయ్యే వరకు కొత్త ప్రాజెక్టులను చేపట్టకూడదు. 7) ప్రభుత్వ వేడుకలు, విందులను నిరాడంబరంగా నిర్వహించాలి. ప్రభుత్వ కార్యాలయ భవనాలలో దుబారాగా వినియోగిస్తున్న విద్యుత్‌పై నియంత్రణ ఉండాలి. 8) ముందుచూపు, ప్రణాళిక లేకుండా అత్యవసరం అనే నెపంతో రూల్సు పాటించకుండా జరిపే కొనుగోళ్లు, సేవలపై నియంత్రణ అవసరం. 9) నిరర్థకంగా, నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలు, భవనాలు, ఇతర ఆస్తుల నుంచి అదనపు ఆదాయాలను పొందే అవకాశాలు పరిశీలించాలి. 10) ప్రజలపై పన్ను భారాన్ని పెంచే ముందు, ఇప్పటికే పన్ను ఎగవేస్తున్న వారి నుంచి బకాయిలు రాబట్టే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. 11) నష్టాలతో నడుస్తున్న కార్పొరేషన్లు, ప్రభుత్వరంగ వ్యాపారాలపై ప్రత్యేకంగా అధ్యయనాలు జరిపి, ఇక కోలుకోలేని స్థాయికి చేరిన వాటిని మూసివేయాలి. 12) ఎర్రచందనం, ఇసుక, ఖనిజాలు, మద్యం వంటి లావాదేవీలలో జరుగుతున్న పన్ను ఎగవేతలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇందుకు చిత్తశుద్ధితో పనిచేసే అధికారులు, అవసరమైతే విశ్రాంత అధికారుల సేవలు వాడుకోవాలి. 13) నాలుగు దశాబ్దాల కింద మార్కెట్లో బియ్యం ధర నాలుగు రూపాయలు, రోజు కూలి పది రూపాయలు ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన కిలో రెండు రూపాయల బియ్యం ధరను హేతుబద్ధంగా సవరించాలి. వాస్తవానికి ఈ సబ్సిడీ బియ్యం వల్ల స్మగ్లర్లు, అవినీతి అధికారులు మాత్రమే కుబేరులయ్యారు. చాలామంది లబ్ధిదారులు ఈ బియ్యాన్ని వినియోగించడంలేదు. అలాగే అన్న క్యాంటీన్లలో పదార్థాలు, భోజనం ధరలను ఖర్చులకు అనుగుణంగా హేతుబద్ధీకరించాలి. వీటితో చాలావరకు ఆర్థిక భారం తగ్గుతుంది. 14) సంక్షేమం పేరిట అసంబద్ధంగా ప్రవేశపెట్టిన కొన్ని ఉచితాలు, రాయితీలను కేవలం అవసరమైన వారికి అందేలా చర్యలు తీసుకోవాలి. ఇందుకు వివిధ రాజకీయ పార్టీల సహకారం పొందాలి. 15) పోలవరం ప్రాజెక్టును, దాని అనుబంధ కాల్వల వ్యవస్థను వేగంగా పూర్తి చేయగలిగితే, రైతుల ఆదాయాలు, వారి ద్రవ్య వినియోగశక్తి పెరిగి వివిధ పన్నుల ద్వారా ప్రభుత్వ ఆదాయాలు గణనీయంగా పెరుగుతాయి. 16) కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రంలోని టీడీపీ, జనసేన అవసరం ఉంది కాబట్టి పోలవరానికి అదనపు నిధులు, ప్రత్యేక హెూదా వంటివి పొందడానికి అవకాశం ఉపయోగించుకోవాలి. అలాగే గత పాలకులు వివిధ మార్గాలలో విదేశాలకు తరలించిన అక్రమార్జనను తిరిగి రాష్ట్ర ఖజానాకు తరలించేలా కేంద్రం సాయం కోరాలి. ఆలస్యమైతే అవన్నీ చేతులు మారే అవకాశం ఉంది. తెలంగాణలో వెలుగు చూసిన వివిధ స్కామ్‌లపై అధ్యయనాలు చేసి అటువంటివి పునరావృతం కాకుండా పటిష్ఠమైన విధానాలు అమలుచేయాలి. ప్రకటించిన వివిధ సంక్షేమ పథకాలపై వ్యయభారాలను వ్యూహాత్మకంగా ప్రజలను ఒప్పించి ఖజానాపై భారాన్ని తగ్గించడంలో శ్రద్ధ వహించాలి.